జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 89 విశాఖపట్నం మంగళవారం 06 డిసెంబరు 2022 8 పేజీలు వెల : 5.00







## ధాన్యం కొనుగోళ్లలో కొత్త విధానం..

### మిల్లర్ల ప్రమేయం ఎత్తివేత.. ప్రత్యేక యాప్ రూపకల్పన



అమరావతి: ధాన్యం సేకరణలో అత్యంత పారదర్శకంగా రైతులకు డబ్బులు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎంఎస్‌పీ కంటే పైసా తగ్గకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ధాన్యం కొనుగోళ్లపై కొత్త విధానాన్ని తీసుకొచ్చామన్నారు. ఖరీఫ్ ధాన్యం సేకరణపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం.. ధాన్యం సేకరణలో తొలిసారిగా మిల్లర్ల ప్రమేయాన్ని తీసేశామని చెప్పారు. కొత్త విధానంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిన్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. గోనెసంచులు సిద్ధం చేయడం, రవాణా, కూలీ ఖర్చుల రీయింబర్స్‌లో జవాబుదారీతనం ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు మేలు చేసేలా మరింత మెరుగ్గా దీనిని తీర్చిదిద్దాలి. రవాణా, సంచుల ఖర్చులను ప్రభుత్వమే చెల్లిస్తోందని రైతులకు వివరంగా చెప్పాలి" అని సీఎం అన్నారు. రైతులకు చేసే చెల్లింపులన్నీ అత్యంత పారదర్శకంగా ఉండాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ నుంచి డీబీటీ పద్ధతిలో డబ్బు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. రవాణా, గన్నీ బ్యాగుల ఖర్చులను ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఈ విషయాన్ని వారికి అర్థమయ్యేలా చెప్పాలి. రైతులకు కనీస మద్దతు ధర కన్నా.. ఒక్కపైసా తగ్గకుండా రేటు రావాలి. ఆ ఉద్దేశంతో కొత్త విధానానికి శ్రీకారం చుట్టాం. దీని కోసం ధాన్యం సేకరణలో తొలిసారిగా మిల్లర్ల ప్రమేయాన్ని తీసేశాం. చిన్న చిన్న సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. రైతులకు మేలు చేసేలా మరింత మెరుగ్గా దీన్ని తీర్చిదిద్దాలి. ధాన్యం సేకరణ కోసం తయారు చేసిన యాప్‌లో.. సిగ్నల్స్ సమస్యల వల్ల అక్కడక్కగా ఇబ్బందులు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఆఫ్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకుని, సిగ్నల్ ఉన్న ప్రదేశాల్లోకి వెళ్లగానే ఆ వివరాలన్నీ ఆటోమేటిక్‌గా ఆన్‌లైన్‌లోకి లోడ్ అయ్యేలా మార్పులు చేసుకోవాలి. అనేక ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే ఇలాంటి పద్ధతులు పాటిస్తున్నాం.

**– వైఎస్.జగన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి**

మరోవైపు.. పౌర సరఫరాలశాఖ జిల్లా మేనేజర్ల విధులపై ఎస్ఓపీలను తయారుచేయాలని సీఎం జగన్ సూచించారు. వీటిని పాటించేలా పర్యవేక్షణ ఉండేలా చూడాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కలిగించాలన్న ముఖ్యమంత్రి.. వారిని ప్రోత్సహించాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిల్లెట్స్ సాగు పెరిగిందన్న ఆయన.. కోరుకున్న వారికి వాటిని సరఫరా చేయాలని వివరించారు.



## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన చెందొద్దు.. సజ్జల

అమరావతి: ఔట్ సోర్సింగ్ ఉద్యోగులెవరూ ఆందోళన చెందొద్దని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్ మెంట్ కేసు పెద్ద స్కామే అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ లో రాజకీయ ప్రమేయం ఉందన్నారు. కేంద్ర ఏజెన్సీలు కూడా వచ్చాయన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయన్నారు. రాయలసీమకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. సీమకు ఎవరు ఏం చేశారో ప్రజలే చెబుతారన్నారు. రాయలసీమ డెవలప్ మెంట్ ను చంద్రబాబు అడ్డుకుంటున్నారన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

### తిరుమల ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించిన అర్చకులు



తిరుమల: శ్రీ వేంకటేశ్వరస్వామివారిని సోమవారం ఉదయం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకున్నారు. రాష్ట్రపతి సోమవారం ఉదయం 9.30 గంటలకు తిరుమలలోని శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం నుండి బయలు దేరి తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీవారి పుష్కరిణిలో నీటిని ప్రోక్షణం చేసుకున్నారు. మొదటగా శ్రీవారి ఆలయం వద్ద ఉన్న శ్రీ భూ వరహస్వామివారిని దర్శించుకున్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు టిటిడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈవో ఏ.వి.ధర్మారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ముర్ముకు అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరించి.. కోర్కెలు తీర్చే కోదండరాయుడిని రాష్ట్రపతి ముర్ము దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ప్రధాన అర్చకులలో ఒకరైన శ్రీ వేణుగోపాల్ దీక్షితులు శ్రీవారి ఆలయ ప్రాశస్త్యాన్ని , సన్నిధిలోని ఇతర ఆలయాల గురించి రాష్ట్రపతికి వివరించారు.

## 13న ఏపీ మంత్రివర్గం సమావేశం.. పలు కీలక అంశాలపై చర్చ



అమరావతి, : అసెంబ్లీ సమావేశాల అనంతరం ఈ నెల 13వ తేదీన మంత్రివర్గం సమావేశం కానుంది. రాష్ట్ర సచివాలయంలో ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షత వహించనున్నారు. నూతన సీఎస్‌గా జవహర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగే కేబినెట్ భేటీలో కీలక అంశాలపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి తప్పించడంకు సంబందించిన అంశానికి మంత్రి వర్గం ఆమోదం తెలపనుంది. అలాగే మూడు రాజధానుల ఏర్పాటు బిల్లుపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో విశాఖపట్నం నుంచి పరిపాలన సాగించడానికి ముహూర్తాన్ని కూడా ఇదే కేబినెట్ భేటీ–లో నిర్ణయం తీసుకునే అవకాశం వుంది.ఇప్పటికే పలువురు మంత్రులు విశాఖ పాలనా కేంద్రంగా ఎపుడైనా వుండవచ్చని వ్యాఖ్యానించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఉగాది నాడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రివర్గ సమీక్షించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, వారి అవసరాలను తెలుసుకుంటోన్న నేపథ్యంలో దీనిపై సమీక్షకు ప్రాధాన్యత ఇవ్వనుంది మంత్రివర్గం. రాష్ట్రంలో కొనసాగుతున్న వైద్య కళాశాలల నిర్మాణం, రోడ్లు, పేదలందరికీ ఇళ్లు, నవరత్న పథకాల అమలు.. వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. అలాగే పలు సంస్థలకు భూముల కేటాయింపు తదితర అంశాలు కేబినెట్ ముందుకు రానున్నాయి.




## అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కి అక్రిడియేషన్ అందాలి :పి. డిల్లి బాబు రెడ్డీ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 5: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ప్రతి జర్నలిస్ట్ కి అక్రిడేషన్ అందాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి. విజయ కుమార్ రెడ్డి తో విజయవాడ లోని కమీషనర్ ఛాంబర్ లో ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పి. డిల్లి బాబు రెడ్డీ సోమవారం కలిసిన సందర్భంగా అన్నారు. 2023-2024 ఏడాదికి ఇవ్వనున్న అక్రిడేషన్ నిభందనలు మారుస్తున్న సందర్భంగా డిల్లి బాబురెడ్డి మాట్లాడుతూ పేజీల నిభందనలు ఇంకా అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని క్రొత్త జి.ఓ విడుదల చేయాలని కమీషనర్ తో బాబు రెడ్డీ అన్నారు.

## అంబేద్కర్‌వర్ధంతి ని గ్రామ గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చిన గోదా జాన్ పాల్ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు



రొంపిచర్ల మండలం నల్ల గార్లపాడు గ్రామం విచ్చేసిన మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్, రొంపిచర్ల మండల యూత్ అధ్యక్షులు బూదాటి సంసోను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రేపు జరగబోవు లిఅంబేద్కర్ గారి వర్ధంతిలి కార్యక్రమాన్ని వాడ వాడలా ఘనంగా నిర్వహించాలని ఈ దేశంలో ప్రతి పేదవాడికి స్వాతంత్ర స్వేచ్ఛ హక్కుల్ని కల్పించిన లిమహానుభావుడు అంబేద్కర్‌లి అని ఆయన చేసిన త్యాగాలు ఈరోజు ఈ దేశంలో ప్రతి పౌరుడు అనుభవిస్తున్నాడని కానీ ఒక కులానికి మాత్రమే అంబేద్కర్ గారిని ఆపాదిస్తూ మిగిలిన కులాలు నామమాత్రపు గా గౌరవిస్తున్నారని ప్రతి మండల స్థాయి అధికారి దగ్గర నుండి రాష్ట్రస్థాయి అధికారి వరకు ఆయన వర్ధంతి వేడుకలలో పాల్గొని ఘనంగా నిర్వహించాలని ఘన నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తుమ్మ నవీన్, ప్రదీప్,కోంద్రు ఆనంద్, ముచ్చు కిరణ్, నీలాంబరం, కోంద్రు పాపారావు తదితరులు పాల్గొన్నారు...

## పి.గన్నవరంలో గడప-గడపకు ఎమ్మెల్యే కొండేటి



పి. గన్నవరం డిసెంబర్ 05 ప్రజా పాలన ప్రతినిధి. పి గన్నవరం నియోజకవర్గ పి గన్నవరం మండలంలో సోమ వారం గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పాల్గొన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పి. గన్నవరం గ్రామంలో ప్రతి కుటుంబాన్ని సోమవారం దర్శించారు. ఆయన ఆ గ్రామంలో ప్రజా సమస్యలను అడిగి,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే దృష్టికి గ్రామ ప్రజలు పలు సమస్యలు తీసుకురాగా ఆయన వెంటనే సంబంధిత అధికారులను పిలిచి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,పార్టీ రాష్ట్ర డైరెక్టర్లు ఎంపీపీలు ,జడ్పీటిసిలు,సర్పంచులు,ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ లు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ శ్రేణులు,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించే అవకాశం ఉన్న తగ్గించుకోవడం దారుణం: రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ

దాచేపల్లి ప్రజాపాలన : పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించే అవకాశం ఉన్న కేంద్ర ప్రభుత్వం తగ్గించుకోవడం దారుణం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ అన్నారు.దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పతనమైనప్పటికీ పెట్రోలు డీజిల్ ధరలు పది రూపాయల నుండి 15 రూపాయల వరకు లీటరు పెట్రోలు మరియు డీజిల్ పై ధరలు తగ్గించే అవకాశం ఉన్న కేంద్ర ప్రభుత్వం తగ్గించకపోవడం చాలా దారుణం అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎంపీలు కానీ ఎమ్మెల్యేలు గానీ పెరిగిన పెట్రోల్ డీజిల్ పై తగ్గించమని కేంద్ర ప్రభుత్వాన్ని కనీసం డిమాండ్ కూడా చేయలేకపోతున్నారన్నారు. పెరిగిన పెట్రోల్ డీజిల్ తగ్గించాలన్న పెరిగిన నిత్యవసరులని తగ్గించాలన్న ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న పరిశ్రమ లు రావాలన్నా ఆంధ్ర ప్రదేశ్ కి ప్రత్యేక హెూదా కావాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉంది రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇటు రాష్ట్రంలోనూ రాష్ట్రంలోనూ ఆదరించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పిస్తూ కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రయారంజక మైనటువంటి పాలన పేద ప్రజ లు కోరుకునే మంచి పాలనను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని ప్రజలకు మంచి జరిగి పెరిగిన ధరలను పూర్తిగా తగ్గించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జయహెూ బీసీ మహాసభ జయప్రదం చేయాలి: వైసిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు



చీరాల, డిసెంబర్ 05, ప్రజాపాలన : జయహెూ బీసీ మహాసభను జయప్రదం చేయాలని, వైయస్సార్సీపీలో పనిచేసే వారికే ప్రాధాన్యం ఉంటుందని, కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ పరిశీలకులు, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు స్పష్టం చేశారు.విజయవాడలో ఈ నెల ఏడవ తేదీన జరగ నున్న, జయహెూ బీసీ మహా సభ కార్యక్రమ నిర్వ హణ కు సంబంధించి, చీరాల మున్సిపల్ కౌన్సిలింగ్ హాల్ నందు, వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ పర్యవేక్షణలో, మున్సిపల్ చైర్మన్ శ్రీని వాసరావు అధ్యక్షతన, సమీక్షా సమా వేశం నిర్వహించారు. సమావే శంలో ముఖ్య అతిధిగా హాజరై న, ఎమ్మెల్సీ హనుమంతరావు మాట్లాడు తూ, నియోజకవర్గంలో వైసీపీ పార్టీ కోసం, అందరం కలిసి పనిచేయాలని, పార్టీ పటిష్టత కోసం పాటుపడతానని, పనిచేసే వారికే ప్రాధాన్యం ఇస్తానన్నారు. పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో పార్టీలో గుర్తింపు ఉంటుందన్న విషయాన్ని స్పష్టం చేశారు. వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అత్యద్భుతంగా జరుగుతుందని, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ ని అభినందించారు. అదేవిధంగా విజయవాడలో ఈనెల 7వ తేదీ జరుగనున్న, జయహెూ బీసీ మహాసభని విజయవంతం చేసేందుకు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత వైసిపి చీరాల నియో జకవర్గ పరిశీలకుని హెూదాలో, తొలిసారిగా చీరాలకు విచ్చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుకి, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణం వెంకటేష్, చీరాల ముఖ్య వైసీపీ నేతలతో కలిసి, ఘన స్వాగతం పలికి, పుష్ప గుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నాయకులు డాక్టర్. వరికూటి అమృతపాణి, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాస రావు, వైస్ చైర్మన్ లు బొనిగల జైసన్ బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల, వేటపాలెం మండలాల నాయకులు, మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, వివిధ హెూదాలో ఉన్న నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ హనుమంతరావుకు ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి శ్రేణులు



చీరాల, డిసెంబర్ 05, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, చీరాల విచ్చేసిన సందర్భముగా, చీరాల మాజీశాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ నాయకత్వంలో, చీరాల వైస్సార్సీపీ నాయకులు, హనుమంతరా వు కి, ఘనస్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో చీరాల వైఎస్సార్ సీపీ నాయకులు, ఈపూరుపాలెం వైపుగా చీరాల వస్తున్న, హనుమంతరావు కు ఈపూరుపాలెం బైపాస్ రోడ్ వద్ద, ఎదురేగి ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్చం అందచేసి, మర్యాదపూర్వకంగా శాలువా కప్పి సత్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ హనుమంతరావు మాట్లాడుతూ, విజయవాడలో ఈనెల ఏడో తేదీ జరగనున్న, బీసీల సదస్సును జయప్రదం చేయాలని కోరారు. అత్యధికంగా బీసీలు ఉన్న చీరాల నియోజకవర్గం నుండి, పెద్ద సంఖ్యలో బీసీలు, విజయ వాడలో జరగనున్న బీసీల సద స్సుకు హాజరయ్యేలా, చూడాల ని నాయకులను కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగొరీ, చీరాల జడ్పీటీసీ ఆకురాతి పద్మిని, వేటపాలెం జడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి, చీరాల మున్సిపల్ కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం, గుండాల వసంత్, ఉప్పులూరి విజయ్ భాస్కర్ రెడ్డి, దాసరి శ్రీనివాసులు, పాపిశెట్టి సురేష్ నాయుడు, షేక్ రెహ్మాన్, ఏఎంసీ డైరెక్టర్ కనపర్తి బజ్జిబాబు, ఎల్‌ఐసి సుబ్బారావు, మాజీ యం.పి. టి.సి.లు గాత్రం ఉమా మహేశ్వరరావు, పేరిశెట్ల పద్మజ, వార్డు మెంబర్ బులసల రామలక్ష్మి , పులి శంకర్ , బుర్ల పండు, మల్లారపు కృష్ణా రావు, బొల్లాపల్లి బెంజిమెన్, మాచర్ల బ్రహ్మం, గరికపాటి సుధీర్, చదలవాడ మాధవరావు, బండ్ల బాబు, పిచుక భార్గవ్, దేవన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, గుండెపోటు నివారణ: ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ ఐ.బాబూరావు



చీరాల, డిసెంబర్ 05, ప్రజాపాలన : వైద్యుల సలహా మేరకు, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, గుండె పోటు నివారణ సాధ్యపడుతుందని, అంబేద్కర్ ఐడియాలజీ ఫోరం చైర్మన్, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు, ప్రేమ హాస్పిటల్ అధినేత, ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ ఐ.బాబూరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో, జరి గిన ఆరోగ్య సదస్సులో గుండెపోటు నివారణ, గుండె సమస్యలకు సంబంధించి, పలు అంశాలను వివరించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సామాజిక సేవలలో చురుకుగా పాల్గొంటున్న డాక్టర్ బాబురావును అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు గాదె. హరిహర రావు, కట్టా రాజ్ వినయ్ కుమార్, రామా రావు, రెడ్డి, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు మొండి చేయి చూపించిన వైసిపిప్రభుత్వం



కంచికచర్ల డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి వైసీపీ ప్రభుత్వంరాష్ట్రంలోఉన్నబీసీ కులాలవారినివచ్చిగా మోసంచేసిందని టిడిపి బిసి విభాగం రాష్ట్ర కార్యద ర్శి కంచికచర్ల మాజీ ఎంపీపీ అల్లడి.కోటేశ్వరరావు, సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద బీసీ నా యకులతో కలిసి డిమాండ్ చేశారు. జాతీయ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడు టిడిపి రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర నందిగామని యోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు తంగిరాలసౌమ్యఆదేశానుసారం.ఇదేంకర్మమనబీసీలకు.అనే కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటిబా బు,ఆధ్వర్యంలో మండల బీసీ నాయకులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తు ననిరసన కా ర్యక్రమాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపిబీసీవిభాగంకార్యదర్శిఅల్లడికోటేశ్వరావుమాట్లాడుతూరాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలనుఈమూడున్నం సంవత్సరాలకాల వ్యవధిలోవారిని అణిచివేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి.ముఖ్య మంత్రిపీఠంఅధిరోహించినరోజుబీసీలకుఎన్నోవాగ్దానాలు చేశారనిముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాత వైఎస్ జగన్మోహన్రెడ్డిబీసీ ల కు ఇచ్చినఆవాగ్దానాలనుతుంగలో తొక్కారనిఎద్దవచేశారు. గత టిడిపి ప్రభుత్వంలో బీసీల సంక్షేమానికి మా జీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పెద్దపేటవేశారని గుర్తుచేశారు. నాడురాష్ట్రమాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీలుఅనేకకులవృత్తులతో జీవనోసాగిస్తుండగా వారిమనుగడాకష్టతరంగా మారకుండావారికిటిడిపి ప్రభుత్వంతరఫున అనేకరాయితీలతోకూడిన సామాగ్రినిఆనాటి ముఖ్యమంత్రిసబ్సిడీలరూపంలో ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. ఎందరుకుఉపాధికల్పించాల్సినబీసీకార్పొరేషన్నునేడువైసిపిప్రభుత్వం బీసీకార్పొరేషననిధులను పక్కదారిపట్టించడమేకాకబీసీకార్పొరేషన్నికూడానిర్వీర్యంచే చేశారనిపేర్కొన్నారు. జనాభాలో 52 శాతం పైగా వె నుకబడిన తరగతులు (బిసి)లుఉండగా వారంతా ఇదేమికర్మరారాష్ట్రానికి పట్టిందనితెలియజేశారు. రాబోవుఎన్నికల్లోరాష్ట్రంలోఉన్నబీసీలంతాసమైక్యతచాటిటిడిపికిపట్టంకట్టాలన్నారు అనంతరం తాసిల్దార్ పి రాజకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కా ర్య క్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు కంచే. రమేష్, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా. వెంకట్రావు, గొట్టుముక్క ల సర్పంచ్. రాజకుమార్, బీసీ నాయకులు శ్రీనివాస రావు, పఠాన్ బాజికాన్, ఎస్టీ సెల్ నాయకులు బాణా వతు. సుధాకర్ నాయక్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా గూటికి హర్ష...! అంతా బోగాస్ అంటూ కొట్టి పడేసిన మాజీ ఎంపీ గెడ్డం విజయ హర్ష కుమార్



అమలాపురం డిసెంబర్05 ప్రజాపాలన ప్రతినిధి.:సోమవారం ఆంధ్రప్రభ కథనం ప్రకారం అమలాపురం పార్లమెంట్ మాజీ ఎంపీ జి హర్ష కుమార్ వైకాపా గూటికి హర్ష..!అనే టైటిల్ మీద ముద్రించిన కథనం! అంతా బోగస్ అని మాజీ ఎంపీ జి విహర్ష కుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంట్ మాజీ ఎంపీ గెడ్డం విజయ హర్ష కుమార్ సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. ఆయన అమలాపురం పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున 14,15 ,లోకసభ సభ్యులు గా లోక్సభలో అడుగు పెట్టారు. మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా కొంతకాలం పనిచేశారు. అంతేకాకుండాకిరణ్ కుమార్ రెడ్డి అత్యంత సన్నిహితుడిగా పేరుపొందిన హర్ష కుమార్ కుమార్, సమైక్యాంధ్ర ఉద్యమ నేపథ్యంలో ఏర్పడిన పరిణామాలు వల్ల ఆ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారు. తదుపరి సమైక్యాంధ్ర ఉద్యమంలో పార్టీకి రాజీనామా చేసిన ఆయన,మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సారథ్యంలో సమైక్యాంధ్ర పార్టీ చెప్పులు గుర్తుపై అమలాపురం పార్లమెంటు స్థానానికి పోటీ చేసి అపజయం పొందారు. తిరిగి 2020లో సొంత పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతూ ఉన్నారు. అయితే సోమవారం ఆంధ్రప్రభ పత్రికలో వచ్చిన కథనం ప్రకారం ఆయన త్వరలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరబోతున్నారని కథనం వెలువడింది. ఈ విషయాలపై సోమవారం ఉదయం అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజాపాలన జాతీయ దినపత్రిక ప్రతినిధి ఆయనతో చరవాణి ద్వారా అడిగిన ప్రశ్నలకు, జి వి హర్ష కుమార్ స్పందిస్తూ.. ఇదంతా బూటకం, భోగస్ అని వివరణ ఇచ్చారు.

## అపరిశుభ్రతతో విషజ్వరాలు



రాజుపాలెం ప్రజాపాలన మండల కేంద్రమైన రాజుపాలెంలో పారిశుధ్యం పడకేసింది ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. పూడికతో నిండిన కాలువల్లో మురుగునీరు దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు దీనికి తోడు సాయంత్రం ఆరు అయితే చాలు తెల్లారే వరకు ఈగ మాదిరిగా దోమలు జనాన్ని కుట్టి కుట్టి చంపుతున్నాయి ఎన్ని రకాల లిక్విడ్లు వేసిన రాత్రులు పొగ చుట్టలు పెట్టిన ఆహా! ఇవి ఎంత బాగున్నాయో! అంటూ దోమలు ఆహ్లాదిస్తూ ఆస్వాదిస్తున్నాయి తప్ప అవి పోవడం లేదు చావడం లేదు బహుశా రాజుపాలెంలో దోమలకు చావు లేదని దేవుడు వరమిచ్చాడో ఏమో తెలియదు గానీ ఒక దోమను చంపిన వందల దోమలు పుట్టుకొస్తున్నాయి, ఈ దోమల కాటుతో వచ్చే డెంగు వంటి ప్రాణాత్మక వ్యాధులతో మలేరియా విశ్వ జ్వరాలు ప్రబలటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు, దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నామని అంటారే తప్ప అసలు ఫాగింగ్ జరగటమే లేదు, దోమల నివారణకు మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వేసే వారు కనిపించడం లేదు అని విమర్శలు వినిపిస్తున్నాయి, స్థానిక సచివాలయ అధికారులు పర్యవేక్షించడం లేదు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గంట అంజిబాబు ఆరు నియోజక వర్గాలలో పార్టీని బలోపేతం చేయాలి



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్.5.అంజిబాబు నివాసం నందు జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంట అంజి బాబు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాల్సినదిగా సూచించారు. కాంగ్రెస్ పార్టీని అభిమానించే మాజీ నాయకులను, కార్యకర్తలను, మహిళలను పార్టీలోకి చేర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు . పార్టీని పునరుద్ధరించి 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయం వైపు నడిపించవలసిందిగా కాంగ్రెస్ శ్రేణులకు బాపట్ల పార్లమెంట్ ఇన్చార్జి గంట అంజిబాబు సూచించారు. అనంతరం పార్టీలో చేరిన కార్యకర్తలకు పట్టణ పార్టీ అధ్యక్షుడు ధోనిపూడి దేవరాజు ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఆర్ కుమార్, శీలం సాగర్, పఠాన్ రాజేష్, అలీమ్ భాయ్, గడ్డం ఇసాక్,మహిళా నాయకురాలు దండు రేణుక, నలిని పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### రైతుల పేరిట జరిగిన కౌలు రైతుల స్కాంపై నేడు విచారణ



కారంపూడి... డిసెంబర్05..ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ మాట్లాడుతూ పల్నాడు జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు నేడు కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో జరిగిన బోగస్ కౌలు రైతుల స్కాం పై నేడు విచారణ చేపడుతున్నట్లు కారంపూడి తహసిల్దార్ శ్రీనివాసరావు యాదవ్ సోమవారం తెలిపారు. ఈ విచారణ చేపట్టడానికి పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు, పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి అధికారుల ఆధ్వర్యంలో విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

## కుంకలగుంట గ్రామంలో ముసలి సంచారం



నగరికల్లు ప్రజాపాలన ప్రతినిధి (డిసెంబర్ 5): పల్నాడు జిల్లా,నకరికల్లు మండలం:కుంకలగుంట గ్రామంలో ముసలి కలకలం, శివారులోని అద్దంకి బ్యాంక్ కెనాల్ కుంకులకుంట ఎర్రజాల మేజర్ పక్కన యూటీ కాలవ దగ్గర పొలం గట్ల వద్ద ముసలి సంచారం చేస్తున్నది దీనిని గమనించిన రైతులు భయాందోళనకు గురవుతున్నారు కావున సంబంధిత అధికారులు ముసలి బారి నుండి తమ ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## సాదిషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్



నకరికల్లు ప్రజాపాలన ప్రతినిధి(డిసెంబర్5): పల్నాడు జిల్లా,నకరికల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాధిషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలైన జిల్లా పరిషత్ పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చదివే విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్య ప్రముఖ కార్పొరేట్ కళాశాలలో ఉచితంగా అందిస్తారు,ఉచిత భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేసి, విద్యార్థికి ఒక రూపాయి ఖర్చు లేకుండా చేస్తారు. ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో కొంతమంది విద్యార్థులను ఎంపిక చేసి ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుంది, పరీక్ష విధానం ఇంగ్లీష్ మధ్యలో ఓపెన్ బుక్ విధానంలో నిర్వహించారు, పరీక్షా కేంద్రాలు కరీంనగర్, వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, గుంటూరు, నాందేడ్. కనిష్టంగా 10 ప్రశ్నలు ఇవ్వబడినాయి, కనిష్టంగా 10 ప్రశ్నలు చేసిన ఒకే పాఠశాల విద్యార్థులకు గరిష్ట మొత్తం 25,600 పాఠశాల బ్యాంకు ఖాతాలో వేయడం జరుగుతుందని, ఒక్కో ప్రశ్న రాసినందుకు 256 రూపాయలు ఇవ్వనున్నారు. ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలని గొప్ప ఉద్దేశంతో సాదిశ ఫౌండేషన్ వారు ఈ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో రూ. 2.2 లక్షల విలువైన చెక్కులను ఇద్దరికి అందజేశారు. వీరిలో వీర్ని ఉమామహేశ్వరికి రూ. 60 వేలు, కరిమిరెడ్డి నారాయణకు రూ. 1.6 లక్షలు విలువైన చెక్కులను ఎంపీ భరత్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎంపీ భరత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి



పల్నాడు జిల్లా, దుర్గి ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్ర మైన దుర్గిలో ఆదివారం బస్టాండ్ సెంటర్లో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధం తిని సంఘ నాయకు లు ఘనంగా నిర్వహిం చారు.ఆర్యవైశ్యసందుర్గి మండల అధ్యక్షుడు కపలవాయి శ్రీ నివా స రావు అధ్యక్షత వహిం చారుఘఈకార్యక్రమంలో దుర్గి వ్యవసాయ మా ర్కెట్ యార్డు చై ర్మన్ వెలిదండి గోపాల్ పాల్గొని మాట్లాడారు దుర్గిలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఆ యన సమయంలో నే శాంక్షన్ అయ్యింద న్నా రు ఆయన ఆశ యాల ను యువత పాటించా లని అన్నారుకప ల వాయిశ్రీ ను ,వెం కట ప్పయ్య, పెద అప్పా రావు, చినసాంబ య్య పలుచూరి సుబ్బారా వు ,పలుచూరి నాగేశ్వ రరావు ,కాసుల ప్రసా ద్ ,కాసుల లక్ష్మీ నారా యణ. పూర్ణ చంద్రరా వు,వెలిదండి గోపాల్. సీతరామయ్య ఉన్నం పెద్దబ్బాయి కోట.మ ల్లయ్య. షేక్ నబిసా హెబ్ ,కాసుల స్వా మి.ఓబులశెట్టి లక్ష్మీ నారాయణ.పా దర్తి పుల్లయ్య.తదిత రులు పాల్గొన్నారు.

## ఇంటింటికి దివ్యాంగుల సమస్యలు తెలుసుకుంటున్న జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు



బాపట్ల జిల్లా ప్రజా పాలన డిసెంబర్.5. ఇంటింటికి దివ్యాంగుల సమస్యలు తెలుసుకుంటున్న జనసేన, జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాపట్ల పట్నంలోని బేతని కాలనీలోనే ఇంటింటికి దివ్యాంగుల సమస్యలు తెలుసుకుంటున్న జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏబీ రాజు ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ గంటా నాగమల్లేశ్వరరావు దేవి రెడ్డి శ్రీనివాసరావు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు

## జగన్, చంద్రబాబులు మోదికి నమో నమః అంటూ ఆంధ్రుల చెవుల్లో పూలు పెడుతున్నారు



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:మోది మూడుముక్కలాటకు ఆంధ్రులు బలికావొద్దు అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ప్రజలకు హితవు పలికారు. అతి పేదరికమో లేక కుత్రిమ రోగమో తెలియదు గాని ఇలాంటి వ్యాధితో కొంతమంది స్వార్థప్రయోజనాలకు చంద్రబాబు, జగన్ లకు భజన చేస్తు అభివృద్ధికి శాపగ్రస్తులుగా మారుతున్నారని, ఈ తరహా కుత్రిమ రోగులు కారణంగా వ్యవస్థకు చెదపడుతుందని, ఒకటికి పదిగాను, వందలు వేలు లక్షాలుగాను నేడు చేద పురుగులు పుడమికి బారంగా మారుతుందని, నేటి ప్రధాన రాజకీయ పక్షాలు వ్యవస్థను కలుషితం చేస్తు సామాజిక ఆర్థిక భద్రతకు ప్రమాదంగా మారాయని , ఈ కుత్రిమ రాజకీయ రోగులు కారణంగా భావితరాల భవిష్యత్ తో పాటు నేటితరం ఆకలి కేకలతో అలమటిస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. ఆంధ్రప్రదేశ్ లో అపారమైన ఖనిజ వనరులు వున్నప్పటికీ ఆంధ్రుల అభివృద్ధికి నిరుపయోగంగా మారాయని, ఆంధ్ర లోగల సంపదను, వనరులను ఆంధ్ర పాలకుల ఆశీస్సులుతో గుజరాతీ సంపన్నులు దోచుకు పోతున్నారని, చంద్రబాబు, జగన్ లకు బానిసలుగా మారిన కొంతమంది కారణంగా ఆంధ్రుల్లో ఉద్యమ చైతన్యం సన్నగిల్లుతుందని, దొంగలు, దోపిడి దారులు రాజ్యాధి కారులుగాను, నేతలుగా మారి వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. మోది చాలా వ్యూహాత్మకంగా చంద్రబాబు, జగన్,పవన్ లతో మూడు ముక్కలాట ఆడుతున్నారని, ఈ ఆటలో మోదీయే గెలుస్తారని చంద్రబాబు, జగన్, పవన్ లు క్రికెట్ క్రీడలో ఫిక్సర్స్ వలే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను మట్టి కరిపిస్తున్నారని, ఆంధ్ర రాజకీయాల్లో వీరు ముగ్గురు నిజమైన విరోధులు వలే వుంటారని, వీరిలో ఎవరిని ఆంధ్రులు నమ్మినా ఆ ఓటు మోది ఖాతాలోనే జమ అయ్యే విధంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయ భవితవ్యాన్ని రూపొందించారని, ఆంధ్రులు ఓడటం, మోది గెలవటమే ఈ క్రీడ గొప్పతనం అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డివిఆర్ మూర్తి, లంక దుర్గాప్రసాద్,దుడ్డె సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ ,వల్లి శ్రీనివాసరావు , కోమర్తి గోపి శ్రీనివాసరావు , సుంకర భాస్కర వెంకట రంగారావు,కొల్లి సత్యనారాయణ , వాడపల్లి జ్యోతిష్, మేకల కిరణ్ కళ్యాణ్ , వి సుదర్శన్ రావు, వి పిసారధి పాల్గొని యున్నారు.

## జయహో బీసీ మహాసభకు తరలిరండి: ఎంపీ భరత్



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: ఈ నెల 7న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో పెద్ద ఎత్తున నిర్వహించే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ మహాసభను విజయవంతం చేయాలని బీసీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం వివిధ పదవులలో నియమించిన ఛైర్మన్లు, డైరెక్టర్లకు వైసీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో 'జయహో బీసీ మహాసభ' వాల్ పోస్టర్స్ ను ఎంపీ భరత్, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, రుడా ఛైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక జనాభా దామాషా ప్రకారం బీసీ సామాజిక వర్గానికి చెందిన 84 వేలమంది వివిధ పదవులలో నియమించబడ్డారన్నారు. గ్రామ పంచాయతీ వార్డు మెంబరు నుండి రాజ్యసభ సభ్యుని వరకూ, అలాగే పలు పదవులలో నియమించారని..వీరంతా మొత్తం 84 వేల మందని చెప్పారు. వీరిలో ఏ ఒక్కరూ మిస్ కాకుండా జయహో బీసీ మహాసభ కు తరలివచ్చి సీఎం జగన్ కు కృతజ్ఞతలు చెప్పే సదావకాశాన్ని వదులుకోవద్దన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్ళలో జగనన్న బీసీలకు చేసిన మేలు, అలాగే భవిష్యత్తులో మన సామాజిక వర్గానికి ఇంకా ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలో సీఎం జగనన్న కు సూచించాలని ఎంపీ భరత్ కోరారు. ఇది మన సభ, విజయవంతం చేయాల్సిన బాధ్యత మనదేనని చెప్పారు. గత టీడీపీ హయాంలో చంద్రబాబు బీసీలను ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసునని అన్నారు. అలాగే నాయి బ్రాహ్మణులను తోక కత్తిరిస్తానంటూ హెచ్చరించడం, ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా అంటూ ఆ సామాజిక వర్గీయులను అవమానించిన తీరు ప్రజలు మర్చిపోలేదన్నారు. బీసీలను ఓట్ల బ్యాంకు మాదిరిగా, పల్లకీ మోసే బోయలు మాదిరిగా తప్పిస్తే ఏ విధంగానూ వారి ఉన్నతికి కృషి చేయలేదన్నారు. ఒక్క జగన్ మాత్రమే వెనుకబడిన కులాలే వెన్నెముక అని ప్రగాఢంగా నమ్మి..అన్ని రంగాలలో మరింత చైతన్యవంతులను చేసే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నారని ఎంపీ భరత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు మజ్జి అప్పారావు, పాలిక శ్రీను, డాక్టర్ అనసూరి పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు లలో మాకు కనీస అవసరాలు తీర్చే విధంగా సదుపాయాలు ఏర్పాటు చేయాలి: వాహన దారులు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. పెట్రోల్ అమ్మే ప్రతి బంకులలోను వినియోగదారుడికి అవసరమైన రేట్ల పట్టిక తో పాటు.మెకానికరు తో పాటు మరుగుదొడ్లు ప్రయాణదారులు.కొంత సేపు సేద తీరడానికి మంచినీటి సౌకర్యం ఈ బంకుల వద్ద ఏర్పాటు చేయవలసి ఉన్నది కానీ జాతీయ రహదారికి అనుకుని ఉన్న. బంకులలో కొద్దిపాటి బంకుల వద్ద ఈ పరిస్థితి ఉంది తప్ప మిగిలిన బంకుల వద్ద పైన ఉదహరించిన ఏ ఒక్క అవసరాలు తీర్చే అవసరాలు లేకుండా పోయాయి మరి ముఖ్యంగా ఇటీవల ప్రతి ఒక్కరు తమ కుటుంబంతో కలిసి వెళ్లేందుకు కార్లు కొనుగోలు అధికం అయింది దీంతో పాటు వీరంతా తమ కుటుంబుకులతో కలిసి వాహనము ద్వారా ప్రయాణాలు అధికంగా ఉన్నాయి ఈ సమయాలలో మహిళలకు పిల్లలకు అత్యవసర సమయాలు ఏర్పడినప్పుడు ఈ బంకుల వద్ద ఆగి తమ పనులు సక్కపెట్టుకునే పరిస్థితి అనుకూలంగా ఈ బంకు యజమానులు ఏర్పాటు చేయవలసి ఉన్నది అయితే ఇటువంటి సమయానికి పరిస్థితులు జాతీయ రహదారిపై ఉన్న బంకులు వద్ద సరైన సౌకర్యాలు లేకపోవడంతో వాహన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు తాము చెల్లించే పెట్రోల్ డీజిల్ ఖర్చుల్లో.కొంతసేపు తమకు కావాల్సిన అవసరాలు తీర్చుకోవడానికి ఇందులోనే టాక్స్ రూపంలో చెల్లించడం జరుగుతుందని అయినప్పటికీ వారు కనీస అవసరాలు తీర్చే మరుగుదొడ్లు నిర్మాణం మంచినీటి గాలి లాంటి వాటిని ఏర్పాటు చేయలేక పోవడం పై నాలుగు చక్రాలు ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతి బంకులను వాహనదారులకు అవసరానికి అనుకూలంగా పైన ఉదయించండి ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. మరి కొన్ని బాంక్ లలో పెట్రోల్ కొట్టిస్తున్న అయిల్. వాహనలకు మైలేజ్. తక్కువ గా రావడం. వాహనాలు పాడైపోవడం. కొన్ని బాంక్ లలో అయిల్ లో నీళు కలవడం జరుగుతుంది. ఆయిల్ కల్తీ లేకుండా నాణ్యమైన పెట్రోల్. డీజిల్. అందించాలని సంబంధిత అధికారులనూ కోరుతున్నారు

## నెహ్రూ నగర్ తండాల్లో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం



పల్నాడు జిల్లా, దుర్గి ప్రజాపాలన ప్రతినిధి: దుర్గి మండలం .నెహ్రూ నగర్ తండాలో ఆదివారం తెలుగు దేశం పార్టి నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమం తెలుగు దేశం పార్టి అధ్యక్షుడు నారా చంద్రబాబు నా యుడు ఇదేం ఖర్మ మ నరాష్ట్రానికి కార్యక్ర మంను ప్రవేశ పెట్టారు. అందులోభాగంగా నే ఈరోజు నెహ్రూ నగర్ తండాలో ఈకార్యక్ర మాన్నిపార్టీ నాయ కు లు కార్యకర్తలు జరిపిం చారు.మద్యం, నిత్యా వసర సరుకుల ధరలు పెరుగుదల ,కరెంట్ బి ల్లులా మేత ,పేదప్ర జ ల గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయని ప్రభుత్వదుష్ట పాలన ను ఏకకంఠంగా విమ ర్శించడం గమనార్హం. వైసిపి దుష్టపాలన పై తిరుగు బాటుచేసే వి ధంగా ప్రజలను చైత న్య వంతులనుచే య టానికే ఈకార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు అభిమా నులు కార్య కర్తలు పా ల్గొన్నారు.

## జగ్గంపేట గోకవరం రోడ్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. జగ్గంపేట గోకవరం రోడ్డులో ఉన్న అన్నపూర్ణ పౌల్ట్రీ వద్ద అంబేద్కర్ విగ్రహం కు పూలమాలతో అలంకరించి అనంతరం డిసెంబర్ 10వ తారీఖున విశాఖపట్నం ఆర్కే బీచ్ లో జై భీమ్ భారత్ పార్టీ అధినేత శ్రీ జడ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరగబోవు ఉత్తరాంధ్ర పొలికేక డాక్టర్ సుధాకర్ స్మారక సభకు వేలాది మంది తరలిరావాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షులు మరియు కాకినాడ జిల్లా పార్లమెంట్ కన్వీనర్ ఏనుగుపల్లి కృష్ణ,కాకినాడ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున ఆదేశాల మేరకు జై భీమ్ భారత్ పార్టీ కాకినాడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుంగ సతీష్ కుమార్ పిలుపునివ్వడం జరిగింది అనంతరం జగ్గంపేట కన్వీనర్ అధ్యక్షతన వల్లూరి సత్యానందం మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్ గారిని మాస్క్ అడిగిన పాపానికి ఆయనను పిచ్చివాడిగా ముద్ర వేసి వైసిపి ప్రభుత్వం కొట్టి చంపి వేయడం జరిగిందని ఈ విషయం తలుచుకుంటూ సుధాకర్ స్మారక సభకు తరలిరావాలని కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జగ్గంపేట కో కన్వీనర్ మర్రి పృథ్వీరాజ్, కొప్పుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## మండలం ఐ టి డి పి ఛాంపియన్ ఎస్ బాబు జన్మదిన వేడుకలు



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం ఐ టి డి పి ఛాంపియన్ బత్తుల శ్రీనివాస సారంగదరుడు( ఎస్ బాబు) పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో జ్యోతుల నెహ్రూ స్వగృహము నందు కేక్ కట్ చేసి జ్యోతుల నెహ్రూ ఆశీర్వాదం తీసుకుని జన్మదిన వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ఎస్ బాబు మాట్లాడుతూ మా అభిమాన నేత మా ఆరాధ్య దైవం జ్యోతుల నెహ్రూ గారి ఆశీస్సులు తీసుకోవడానికి పుట్టినరోజు సందర్భంగా ఇర్రిపాక రావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, జగ్గంపేట నియోజకవర్గం ఐ టీడీపీ చాంపియన్ ఉంగరాల గణేష్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పిల్ల అర్జున్ సారధి( చంటిబాబు) తదితరులు పాల్గొన్నారు.




ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 06, డిసెంబరు 2022

# బాబ్రీ విధ్వంసం ముప్పయ్యేళ్ల మతతత్వ ముప్పు

భారతదేశ చరిత్రలో మరచిపోకూడని రాజకీయ దురంతానికి గుర్తు 1992 డిసెంబరు ఆరవ తేదీ. రామ జన్మభూమి/బాబ్రీ మసీదు వివాదాస్పద స్థలంగా పేరొందిన కట్టడాన్ని మతోన్మాద మూకలు నేలమట్టం చేసిన రోజు. భారత రాజ్యాంగ మౌలిక విలువలైన ప్రజాస్వామ్యం లౌకికతత్వం, శాసనబద్ధ పాలన కుప్పకూల్చిన రోజు. అప్పటి నుంచి ఈ మూడు దశాబ్దాలలో జరిగిన పరిణామాలన్నీ కూల్చిన ఆ కట్టడం పునాదులపై సాగుతున్న రాజకీయ విన్యాసాలే. ఎనిమిదేళ్లు పూర్తి చేసుకున్న నరేంద్ర మోడీ ప్రభుత్వమూ దానికి ముందు పాలన చేసిన వాజ్‌పేయి ప్రభుత్వమూ ఆ శిథిలాలపై లేచిన మతోన్మాద సౌధాలే. వామపక్ష లౌకిక శక్తులు మినహాయిస్తే దేశంలోని అవకాశవాద అధికార దాహపూరిత రాజకీయ రాజ్యాంగ న్యాయ వ్యవస్థలు దీన్ని అనుమతించి కొనసాగనిచ్చాయి. ఇదంతా చేసిన బిజెపి దేశం నెత్తిన కూచుంటే వారలా చేసేందుకు అవకాశమిచ్చిన కాంగ్రెస్ అస్తిత్వం కోసం తంటాలు పడుతున్నది. ఇప్పుడు ఆ మసీదు కూలిన చోట సరికొత్త రామ మందిరం వెలసింది. ఏ ఎన్నిక వచ్చినా ప్రధాని మోడీ, యు.పి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అక్కడ పూజలతోనే ప్రారంభిస్తున్నారు. కానీ డిసెంబరు ఆరు మాత్రం ఘోషిస్తూనే వుంది. అయిదు వందల ఏళ్ల చరిత్రను మలుపు తిప్పిన అవకాశవాద చరిత్ర అనుక్షణం దేశాన్ని హెచ్చరిస్తూనే వుంది. బాబ్రీ విధ్వంసానికేగాక సరళీకరణ అమలుకు కూడా మూడు దశాబ్దాలు కావడం యాదృచ్ఛికం కాదు. ప్రపంచీకరణపేర ప్రజాప్రయోజనాలను ఫణంగా పెట్టడంలో మతవాదులు ముందుంటారు. ఆ విధానాల విషమ ఫలితాలను విభజన విద్వేషాల వైపు మరలిస్తారు. ఇదో కపట ద్వంద్వ నీతి. అయోధ్య అంటే యుద్ధం లేనిది అని అర్థం. అదే పెద్ద రణ రంగ స్థలిగా మారిపోవడం రాజకీయ క్రీడల ఫలితమే. గతంలో తెల్లజాతి పాలకులూ తర్వాత ఆరెస్సెస్, బిజెపి కూడా ఈ సమస్యను విభజన రాజకీయాలకు సాధనంగానే చేసుకోవడం వాస్తవం. హిందూ మత గ్రంథాలు గాని, బాబర్ పాలించిన నాడు భారత దేశం సందర్శించిన యాత్రీకుల కథనాలు గాని, ఆయన స్వంత జ్ఞాపకాలలో గాని అక్కడ మందిరాన్ని పడగొట్టిన ఊసు లేదు. నాటి పురాణాల్లో అయోధ్యకు అంత ప్రాధాన్యత ఇచ్చిందీ లేదు. ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం అనబడే 1857 వరకూ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సంబంధించి ఎలాంటి సమస్యా లేదు. ఉన్న స్వల్ప వివాదాలు పెరిగిందీ లేదు. తర్వాత బ్రిటిష్ అధికారులు వ్యూహాత్మకంగా ఈ చిచ్చు రాజేశారు. 1855 వరకూ అక్కడ హిందూ ముస్లింలు కలిసే పూజలు చేసుకుంటుండేవారు. 1886లో కూడా మసీదు ద్వారం వెలుపల వున్న చబూత్రా వున్న చోటనే రాముడు జన్మించాడంటూ కోర్టులో వ్యాజ్యం నడిచింది. ఆ వ్యాజ్యాన్ని ఆనాడే కోర్టు తోసిపుచ్చింది. కనక బాబ్రీ మసీదు వున్న చోటనే రాముడు జన్మించాడంటూ దాన్ని పడగొట్టి గుడి కడితేనే రామభక్తి అవుతుందని చెప్పడం ప్రతీకార రాజకీయాల పర్యవసానమే. అయోధ్యలో పదికి పైగా రామాలయాలుంటే ప్రతి చోటా రాముడి జన్మస్థానమనే చెబుతుంటారు. కౌసల్యా మందిరం కూడా వుంది గనక ఆయన జననం అక్కడే జరిగిందని కూడా భావించే అవకాశం వుంది. ఇంతా చేసి రాముడు పూజలందుకునే పురాణ పురుషుడే గాని చారిత్రిక కోణాలతో తేల్చదగిన రాజు కాదు. అలాగాక పురాణాలలో లెక్కల ప్రకారం త్రేతాయుగం అను కుంటూ ఎనిమిది లక్షల ఏళ్ల కిందటి కాలానికి వెళ్లాలి. అప్పుడు ఈ భూమండలం ఏ రూపంలో వుందో కూడా తెలియదు. కనక మౌలికంగా భక్తి విశ్వాసాలకు సంబంధించిన ఈ సమస్యను చరిత్రతో రాజకీయాలతో ముడివేయడమే పెద్ద వ్యూహం. 1949లో చీకటిరాత్రి రహస్యంగా రామ లక్ష్మణుల విగ్రహాలను ఆ ఆవరణలో ప్రతిష్టించిన తర్వాత కూడా నాటి ప్రధాని నెహ్రూ, హెూంమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ సరిగ్గానే స్పందించారు. అది ఎలాంటి ఉద్రిక్తతలకు దారి తీయకుండా తాళాలు వేయించారు. అప్పటి నుంచి వివా దం కొత్త మలుపులు తిరుగుతూ ఎనభైలలో బిజెపి మత రాజకీయాలతో పాటు మరింత తీవ్రమవుతూ వచ్చింది. 2010లో బిజెపికి అనుకూలంగా తీర్పునిచ్చిన లక్నో హైకోర్టు కూడా విగ్రహాలను అక్రమంగా అక్కడకు చేర్చారనే వ్యాఖ్యానించింది. 1986లో బిజెపి పాలంపూర్‌లో అయోధ్య సమస్యను కీలకమైందిగా చేపట్టిన తర్వాతే సంక్షోభం తీవ్రరూపం దాల్చింది. శిలాన్యాస్‌లు, రథయాత్రలూ దాన్ని మరింత వేడెక్కించాయి. రాజగురువుల్లా సాధుసంతులను ముందు పెట్టుకుని రాజకీయ ప్రహసనం నడిచింది. ఇంతటి ఉద్రిక్తత నేపథ్యంలో రాజీవ్‌గాంధీ ఫైజాబాద్ (అయోధ్య) మేజిస్ట్రేట్ ఇచ్చిన అరకొర తీర్పును ఆధారం చేసుకుని ఆఘమేఘాల మీద వివాదాస్పద కట్టడం తలుపులు తెరిపించారు (షాబానూ కేసులో ముస్లిం మత ఛాందసులను సంతృప్తి పరచిన దానికి విరుగుడుగా హిందూ ఛాందసులను సంతృప్తి పరచేందుకు ఇదొక ఎత్తుగడగా భావించారు). అందుకే 1989లో రాజీవ్‌గాంధీ ఎన్నికల ప్రచారం కూడా రామరాజ్యం నినాదంతో అయోధ్య నుంచే ప్రారంభించాడు. ఈ రాజకీయాలు ఆయన కన్నా బిజెపికే ఎక్కువ మేలు చేయడంతో బిజెపి బలం రెండు సీట్ల నుంచి దాదాపు 90కి చేరింది. అయినా వామపక్షాల కారణంగా బిజెపి అధికారానికి దూరంగా వుండి వి.పి.సింగ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని బయిట నుంచే బలపర్చవలసి వచ్చింది. ఆ పరిస్థితి తట్టుకోలేక ఆపైన మండల్ సిఫార్సుల అమలును ఆమోదించలేక బిజెపి నేత అద్వానీ రామ రథయాత్ర రాజకీయ దావానలం రగిలించారు. అత్యాధునికమైన టయోటా కారులో గుజరాత్ లోనే మొదలైన ఆ రథయాత్ర నిర్వహణ తొలి బాధ్యత మోడీ చేపట్టారు. రాముడిని దేవుడి స్థాయి నుంచి తమ పార్టీ రాజకీయ చిహ్నంతో పాటు రథంపై చిత్రించుకుని ఉత్తరాది రాష్ట్రాలలో దారుణమైన మత కలహాలకు కారణమైనాడు. స్వతంత్ర భారత రాజకీయ చరిత్రలోనే ఒక ప్రముఖ జాతీయ నాయకుడు మతపరమైన వివాదాన్ని విస్తృత ప్రచారానికి వాడుకోవడం అది మొదటి సారి. చివరకు ఆయనను అరెస్టు చేయగానే కాంగ్రెస్‌తో కలసి బిజెపి వి.పి.సింగ్ ప్రభుత్వాన్ని కూలదోసింది. ఈ ప్రచారంలో హిందీ పత్రికా ప్రపంచం కూడా యథాశక్తి పాత్ర వహించింది. ఇన్ని కారణాల వల్ల 1991 ఎన్నికలలో బిజెపి బలం మరింత పెరిగి 1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదును కూలదోసే స్థితి వచ్చింది. నాటి ప్రధాని పి.వి.నరసింహారావుకు దీన్ని నిరోధించేందుకు అన్ని పార్టీలూ కలిపి అధికారం ఇచ్చినా చిటికెన వేలు కదల్చకుండా కూల్చివేతను అనుమతించారు. పదవీ విరమణ తర్వాత దీనిపై బృహద్గ్రంథాలు వెలువరించి మరీ సమర్థించుకోడానికి పాకులాడాడు. అయినా ఆ నాటి కళంకం చెదిరిపోయేది కాదు. అయితే అసలు అపరాధం మాత్రం ఆరెస్సెస్, బిజెపి, సంఘ పరివార్‌దేనన్నది చారిత్రిక సత్యం. దాని వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోవడమే కాక అంతర్జాతీయంగానూ దేశ ప్రయోజనాలకు హాని కలిగింది.

# భారతీయ స్ఫూర్తి కొరవడిన 'గాంధీ'

మహాత్ముని మహెూన్నత జీవిత గాథపై బ్రిటిష్ నటుడు, దర్శకుడు రిచర్డ్ అటెన్బరో (1923–2014) రూపొందించిన 'గాంధీ' సినిమా 40వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నది. నవంబర్ 22, 1982న ఆ సినిమా తొలుత విడుదలయింది. ఆ సినిమా స్రష్ట వ్యక్తిగత పత్రాలను ఒక ఆర్కైవ్లో భద్రపరిచారు. అది, లండన్ నుంచి ఒక గంట రైలు ప్రయాణ దూరంలో ఉన్నది. ఇటీవల ఆ పురావస్తు భాండాగారాన్ని సందర్శించాను. 'గాంధీ' సినిమాపై వెలువడిన అనేక సమీక్షల ప్రతులు అటెన్బరో ఫైల్స్లో కనిపించాయి. ఆయన సినిమా లలో కెల్లా 'గాంధీ' చాలా ప్రముఖమైనది (యోగ్యమైన సినిమా అదొకటి మాత్రమేనని కొందరు అంటారు)గా పేరు పొందింది. అటెన్బరో 'గాంధీ'పై 'ది టెలిగ్రాఫ్'లో నాటి యువ పాత్రికేయురాలు తవ్లీన్ సింగ్ రాసిన సమీక్ష కూడా ఆ ఫైల్స్లో ఉన్నది. 'నేను నా జీవితంలో చూసిన మూడు లేదా నాలుగు మహెూన్నత చిత్రాలలో 'గాంధీ' ఒకటి. అది చాలా స్ఫూర్తిదాయకమైనదని నేను నిశ్చితంగా చెప్పగలను' అని తవ్లీన్ రాశారు. మహాత్ముడిపై ఒక బ్రిటిష్ దర్శకుడు తలపెట్టిన సినిమాకు భారత ప్రభుత్వం ఆర్థిక సహాయం మందించడమేమిటని ఆనాడు సణిగిన వారు చాలా మంది ఉన్నారు. 'ఆ ఆక్షేపణలు అసంబద్ధమైనవని' తవ్లీన్ కొట్టివేశారు 'గాంధీ' సినిమాను వీక్షించిన తరువాత ఆమె ఇలా రాశారు: 'అటెన్ బరో సినిమాకు భారత ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం చాలా ప్రయోజనాత్మకంగా చేసిన వ్యయమని నేను భావిస్తున్నాను. గాంధీపై అటెన్బరో ఒక గొప్ప సినిమాను నిర్మించారు. భారత్ ఆయనకు కృతజ్ఞతా బద్ధమై ఉండాలి'. మరో యువ సమీక్షకురాలు అమృతా అబ్రహం అభిప్రాయం భిన్నంగా ఉంది. తవ్లీన్ తరానికే చెందిన పాత్రికేయురాలు అమృత 'సండే అబ్జర్వర్'లో 'గాంధీ'ని పెద్దగా ప్రస్తుతించలేదు. మహాత్ముడి పాత్ర పోషించిన బెన్ కింగ్ స్లే నటనను ఈమె బాగా మెచ్చుకున్నారు. 'గాంధీ సహచరుల పాత్రలను ప్రత్యామ్నాయ భావాల, వ్యూహాలను ప్రతిపాదించిన సమర్థ నాయకులు'గా చూపలేదని అమృత అసంతృప్తి వ్యక్తం చేశారు. 'గాంధీ, ఇతర నాయకుల మధ్య జరిగిన సమావేశాల చిత్రణలో బిగువు లేదు. ఇది ఒక పెద్ద లోపమే కాకుండా దాని వల్ల గాంధీని, ఆయన స్ఫూర్తిని మీరు అర్థం చేసుకోవడానికి కూడా అవరోధమవుతుంది' అని ఆమె విమర్శించారు. అటెన్బరో తన సినిమాలో గాంధీకే అగ్ర ప్రాధాన్యమిస్తూ బహుముఖీనమైన భారత స్వాతంత్ర్యోద్యమాన్ని సరళీకరించి నివేదించారు. కథానాయకుని నైతిక దార్శనికతకు కూడా ఆ సినిమా సరైన న్యాయం చేయలేదు. అమృత ఇలా వ్యాఖ్యానించారు: 'మూడు గంటల నిడివి గల సినిమాలో స్వదేశీ ఉద్యమం, నైతిక, రాజకీయ లక్ష్యాలకు ప్రతీకాత్మక కార్యాచరణగా సత్యాగ్రహం, శాసనోల్లంఘనోద్యమం, వలసపాలకుల దమనకాండకు అహింసాత్మక ప్రతిస్పందనలు మొదలైన ప్రధాన భావాలు, ఉద్యమాలను అనివార్య మార్గంగా మాత్రమే చూపించారు. అయితే వ్యక్తిగత చర్యలు, వాటి రాజకీయ పర్యవసానాలను ఏకీకరించి, వైయక్తిక అంతరాత్మను హిందూ విశ్వాస గీటురాయిగా రూపొందించిన ఒక ప్రధాన దార్శనికతగా గాంధేయవాదాన్ని సమగ్ర రీతిలో కాకుండా వేర్వేరు చారిత్రక ఘటనలుగా మాత్రమే చూపించారు'. న్యూయార్క్ వారపత్రిక 'విలేజ్ వాయిస్'లో వెలువడిన ఆండ్ర్యూ సర్రిస్ సమీక్ష చాలా తీవ్రమైనది. పలు విధాల ఆక్షేపించిన ఈ అమెరికన్ విమర్శకుడు సైతం 'అటెన్బరో సినిమా ఒక వ్యక్తి గురించి కాకుండా కొన్ని విషయాల గురించిన సినిమా అని, భారత స్వాతంత్ర్యోద్యమం, అహింస, జాతి, మత పరమైన వివక్షలు, వలసవాదం, సామ్రాజ్యవాదం, దోపిడీ మొదలైనవి మన కళ్ల ముందుకు వస్తాయని' అంగీకరించాడు. బ్రిటిష్ పత్రిక 'న్యూ మ్యూజికల్ ఎక్స్ప్రెస్'లో రిచర్డ్ కుక్ సమీక్షిస్తూ గాంధీ ఆంతరంగిక ఘర్షణల విషయమై తగిన శ్రద్ధ చూపకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. అవి, భారత స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రభావితం చేశాయన్న వాస్తవాన్ని విస్మరించడం సమంజసం కాదని' ఆయన వ్యాఖ్యానించారు.. 'అటెన్బరో 'గాంధీ' కంటే సత్యజిత్ రే 'గాంధీ'నే చూడడానికి నేను ఎక్కువ ఆసక్తి చూపుతానన్న' ముక్తాయింపుతో రిచర్డ్ కుక్ తన సమీక్షను ముగించారు. తన సినిమాపై వచ్చిన ప్రతికూల సమీక్షలనే కాకుండా అనుకూల సమీక్షలను సైతం రిచర్డ్ అటెన్ బరో సహజంగానే భద్రం చేసుకున్నారు. వీటిలో ఒకటి తార్జి విట్టాచి అనే శ్రీలంక పాత్రికేయుడు 'ఆసియా వీక్'లో రాసిన సమీక్ష. న్యూయార్క్లో 'గాంధీ' ప్రివ్యూకు ప్రత్యేకంగా ఆహ్వానితులయిన 49 మందిలో విట్టాచి ఒకరు. 'చలనచిత్రాలతో నా ఐదు దశాబ్దాల అనుబంధంలో నన్ను బాగా ప్రభావితం చేసిన సినిమా అటెన్బరో 'గాంధీ'. సినిమా చూసి చాలా ఉల్లాసకరమైన మైమరపుతో బయటికి వచ్చాము. ఆ సమ్మోహనం నుంచి చాలా సేపు మేము బయటపడనేలేదు. 'గాంధీ' సినిమాను చూడడం ఒక ఆధ్యాత్మిక అనుభవం. నిజమైన అధికారం తుపాకీ గొట్టం నుంచి రాదనే సత్యగ్రహింపు కలిగించిన అద్భుత చిత్రమది' అని ఆయన కొనియాడారు. ఈ ప్రత్యేక ప్రివ్యూను ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఉన్న ఒక థియేటర్లో ప్రదర్శించారు. ఆ అంతర్జాతీయ సంస్థ కార్యాలయంలో చిత్తశుద్ధి లేని అగ్రరాజ్యాలు శాంతి చర్చలు జరుపుతుంటాయని విమర్శిస్తూ శ్రీలంక పాత్రికేయుడు ఇలా వ్యాఖ్యానించారు : "మహాత్మా గాంధీ ఈ ధరిత్రిపై అసలు నడయాడలేదన్నట్టుగా, యుద్ధానికి సన్నద్ధం కావడం శాంతికి మార్గం కాదని గాంధీ తన కృషి ద్వారా సందేహాతీతంగా నిరూపించనట్టుగా, చరిత్రలో అత్యంత శక్తిమంతమైన సామ్రాజ్యాన్ని ఆయన కూల్చివేయనట్టుగా, హింసాత్మక కార్యాచరణ మరింత హింసకే దారితీస్తుందని మహాత్ముడి నుంచి మనం నేర్చుకోనట్టుగా ఐరాసలో చర్చలు జరుగుతుంటాయి'. విట్టాచి ఇంకా ఇలా రాశారు: 'నిరంతర ఘర్షణలు, యుద్ధాలతో సంక్షుభితమవుతున్న కాలమిది. ఉత్కృష్ట సినిమా నిర్మాణ నైపుణ్యాలు, దర్శకత్వ ప్రతిభా పాటవాలతో రూపొందిన గాంధీ సినిమా ఎన్నటికీ మరచిపోలేనిది. అటెన్బరో సినిమాతో ఎటువంటి సంబంధం ఉన్నవారెవరైనా నిర్మాణంతో ప్రమేయమున్నవారూ సినిమాను చూసినవారూ%--% మళ్లీ పాత వ్యక్తులుగా ఉండడం అసాధ్యమనిపిస్తుంది'. గాంధీ తన జీవిత కాలంలో చాలా వివాదాస్పద వ్యక్తి. ప్రజలు ఆయన్ని హృదయపూర్వకంగా అభిమానించారుబీ చిత్తశుద్ధితో అనుసరించారు. ఆయన విధానాలు, పద్ధతులు తీవ్ర విమర్శలకు, ఖండన మండనలకు గురయ్యాయి. మరి గాంధీ జీవితంపై ఆయన మరణించిన మూడున్నర దశాబ్దాలకు రూపొందిన ఒక సినిమాకు విశేష ప్రజాదరణ లభించడంబీ విభిన్న, నిశిత ప్రతిస్పందనలు రావడంలో ఆశ్చర్యమేమీ లేదు. 'గాంధీ' తొలుత విడుదలయినప్పుడు నేను ఒక థియేటర్లో ఆ సినిమాను చూశాను. దరిమిలా చాలాసార్లు చూశాను. ఏమిటి ఆ సినిమా విశిష్టత? ఒక కొత్త తరానికి గాంధీ సందేశాన్ని తీసుకువచ్చిందిబీ భారతీయేతర జాతులకు ఒక విలువైన లక్ష్యాన్ని నిర్దేశించింది. మహాత్ముడిగా బెన్ కింగ్స్ లే అద్భుతంగా నటించాడు. గాంధీ తన అంతిమ రోజులలో మత సామరస్యాన్ని కాపాడేందుకు నిర్వహించిన నిరాహార దీక్షలు, మానవీయతా కృషిని సున్నితంగా, స్ఫూర్తిదాయకంగా చిత్రించారు. మహాత్ముని సమకాలికులు, ప్రత్యర్థులు అయిన అంబేద్కర్, సుభాష్ బోస్లు 'గాంధీ'లో అసలు కనిపించక పోవడాన్ని గుర్తించని భారతీయ ప్రేక్షకులు ఎవరు ఉంటారు? గాంధీ రాజకీయాల నైతిక శక్తిని సంతృప్తికరమైన రీతిలో చూపలేదన్న అమృతా అబ్రహం అభిప్రాయం పూర్తిగా సబబైనదే. ఈ 'సమీక్షలపై సమీక్షాత్మక' వ్యాసాన్ని, అటెన్బరో సినిమాకు భారత ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని సమకూర్చేందుకు అనుమతించిన వ్యక్తి నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ ప్రతిస్పందనల ప్రస్తావనతో ముగించదలుచుకున్నాను. 'నిర్మాణ దశలోనే 'గాంధీ'ని ప్రధాని ఇందిరకు చూపించాను. బాపు జీవితాన్ని మూడు గంటల కాలానికి సంగ్రహిస్తున్నందున సినిమా ఆరంభంలోనే ఆ మేరకు ఒక వివరణ ఇవ్వండని ఆమె సూచించారు. కస్తూరిబా సంభాషణలు, ముఖ్యంగా తొలి సంవత్సరాలకు చెందినవి ఈ కాలం ధోరణిలో ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.. పందొమ్మిదవ శతాబ్ది తుది దశకాలలో మహిళలు తమ భర్తలతో చాలా సంప్రదాయ బద్ధ రీతుల్లో మాట్లాడేవారు కదా. కస్తూరిబా పాత్ర చిత్రణ తీరు తెన్నులను మరొకమారు పరిశీలించండని ఆమె సూచించారు. ఇందిర సూచనలు రెండిటినీ నేను పాటించాను' అని ప్రముఖ జర్నలిస్టు వినోద్ మెహతాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అటెన్బరో వెల్లడించారు. సరే, ఇప్పుడు 'గాంధీ'పై ఇందిర సొంత తీర్పు ఏమిటో చూద్దాం. డిసెంబర్ 2, 1982న తన అమెరికన్ స్నేహితురాలు డొరోతీ నార్మన్కు రాసిన ఒక లేఖలో ఇందిర ఇలా పేర్కొన్నారు: 'గాంధీ సినిమా చాలా ఆర్భాటంగా విడుదలయింది. అది చాలా ప్రభావాత్మకంగా ఉన్నది. గాంధీ ఏ లక్ష్యం కోసం నిలబడ్డారో, ఏ ఆశయాల కోసం జీవించారో తెలుసుకోవడం ప్రపంచానికి చాలా మంచిది. గాంధీ కాలంలో నివశించిన వారికి అటెన్బరో సినిమా ఒక అద్భుతమైన దృశ్యం, శక్తిమంతమైన వినోదం. అయితే భారతీయ స్ఫూర్తిలోని కొన్ని ముఖ్యమైన గుణాలు దానిలో లోపించాయి. భారత స్వాతంత్ర్యానికై జరిగిన మహెూన్నత ప్రజా ఉద్యమ మహనీయత, ఆ పోరాటానికి సారథ్యం వహించిన అసాధారణ స్త్రీ పురుషుల (దాదాపు ప్రతి జిల్లా తన సొంత స్వాతంత్ర్య వీరులు, ధీరలను కలిగివున్నది) నుంచి భారతీయ సినిమా స్రష్టలు ఎవరూ స్ఫూర్తి పొందకపోవడమే అసలు విషాదం. ఆ మహెూద్యమ హిమాలయోత్తుంగ శిఖరం మహాత్ముడు. అటెన్బరో సినిమా ఆయన్ని 'సూపర్ స్టార్' తరహా మెస్సయ్యాని చేసింది'. 'గాంధీ' సారహీనమైనదే అయినప్పటికీ, చూడదగిన సినిమా అని ఇందిర అభిప్రాయపడ్డారు. ఆమెతో ఏకీభవించకపోవడానికి కారణాలేమీ నాకు కన్పించడం లేదు.




## అబద్ధాల పుట్ట

ఒకటి రెండు అబద్ధాలు చెప్పు
పీచు మిఠాయిల్లా బాగుంటాయి
గొర్రెలా ఎవడైనా తలూపుతాడు
మరీ అబద్ధాల కొండను నిర్మిస్తే
నవ్వుతారుజి
రాజ్యాంగం నీ ఇంటి గుమ్మంలో వేలాడే
దిష్టిబొమ్మ కాదు

రక్షక దళాలనూ న్యాయస్థానాలనూ
నీ ఇలాకాలో గుంజకు కట్టేసుకుని
తూతూ అబద్ధాలను జపిస్తే మాత్రం
తప్పు ఒప్పైపోదు

నిజం నిజమే అబద్ధం అబద్ధమే
నువ్వు పారించిన రక్తపుటేరులు
నువ్వు చేసిన గాయపు మరకలు
దేశం మరిచిపోలేదు

ఛిద్రమైన శరీరాల చుట్టూ కమ్ముకున్న
పచ్చినెత్తుటి వాసన
ఇంకా చెరిగిపోలేదు
చెదిరిన అనాథ గర్భాల కల
తెగిన పేగులతో హాహాకారాలు పెట్టడమే
ఇప్పటి కొత్తదుఃఖం

గాయం రసి కారుతూనే వుండటం
వాస్తవ దుర్ఘటన

నటించడంలో నీకు పోటీ ఎవరూ
లేరులే
నటించి నటించి నటించి
నీ అసలు రంగుని నువ్వే బయట
పెట్టుకుని
నీ ముగింపు వాక్యాన్ని
నువ్వే రాసుకుంటావు
నీ అబద్ధాల పుట్టని పగలగొట్టడమే
ఇప్పుడు సరికొత్త ప్రారంభం!

– చంపావతి

## పాదం పుట్టిన నేల

ఇక్కడి గాలి
కేవలం ఊపిరి పీల్చడానికే
కాదు
దేహంలోంచి
బీజాక్షరాల్ని పుట్టిస్తుంది



ఇక్కడి నీరు
కేవలం దాహం
తీర్చుకోడానికే కాదు
అది లేత మొక్కల వంటి
పదాల్ని కూడా సృష్టిస్తుంది

ఇక్కడి మట్టి
నడుస్తున్న పాదాల్లోంచి
పైపైకి తల దాకా అట్టే అల్లేస్తుంది
కన్ను తెరిచిన ప్రతి కొత్త వాక్యం
ఓ పూ పరిమళభరిత లతిక
ఇక్కడి ఉదయించబోయే సూరీడు
లోకాన్నే కాదు
లోపలి పద్యాల్ని తట్టి
లేపుతాడు
ఇక్కడి ఆకాశం రాత్రి పూట
తన అందాల్ని సంపూర్ణంగా
చూడగలిగే అవకాశాన్నిస్తుంది

ఇక్కడి పరిసరాలన్నీ
మళ్లీ
ఆరేళ్ల బాలుణ్ణి చేసి
ఆడుకొంటాయి
ఇక్కడికి రావడమంటే
ముగ్గురు తల్లుల వద్దకు
ముద్దుగా చేరుకోవడం ...
ఒకరు మాత
మరొకరు మాగాణి మాత
ఇంకొకరు – ఇంటిముందు
చలువ కొమ్మల చల్లని మాత

– రవి నన్నపనేని

## సీతానగరంలో ఘనంగా హనుమద్ వ్రతం భారీ అన్న సమారాధన



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.: జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో ఘనంగా హనుమద్ వ్రతం నిర్వహించారు. ఆంజనేయ స్వామి వారికి కాకర్ల కృష్ణాజి మంగాదేవి దంపతులు ఆంజనేయస్వామికి తమలపాకులతో పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. హనుమాన్ వ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించి అనంతరం 2000 మందికి భారీ అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గురువు అబ్బులు , ధనిశెట్టి వీరభద్రరావు, ముత్యాల యువరాజు, నల్లా నరసింహమూర్తి, పరిమి బుచ్చిరాజు, కుదపరామారావు, నందిగం వీర రాఘవులు, నల్ల రాము, ఆర్టీసీ చౌదరి, సింగం వీర రాఘవులు, తాళ్లూరు గోవిందరాజులు, సింగం పెద్దబ్బులు, నందిగం వెంకన్న, నల్ల ప్రసాద్, ఆత్మకూరి వెంకట్రావు, ముత్యాల బుజ్జి, పిండి రెడ్డమ్మ, ఆత్మకూరి అచ్యుత్రామయ్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిత్యం పని చేసే ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 5 ( ప్రజా పాలన ప్రతినిధి. )వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఏకైక ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. పట్టణంలోని 6 వ వార్డ్లో విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయలతో పట్టణంలో అవసరమైన విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు తో పాటు ఇతర పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళు న్నమన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వీధి బల్బులు, లైన్లలతో పాటు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యుత్ శాఖ తరఫున ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 6వ వార్డ్ ఇంఛార్జిలు, విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక - స్పందన కార్యక్రమం



పల్నాడు జిల్లా. నరస రావుపేట .డిసెంబర్ 5 (ప్రజా పాలన ప్రతినిధి) ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొని లిప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . నేటి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించవలసినదిగా సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశించడం జరిగినదని తెలిపారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు విజయ భాస్కర్ రెడ్డి ,విజయ భాస్కర్ రావు ,రవిచంద్ర ,%ాఖ%. షరీఫుద్దీన్ , జయరాం ప్రసాద్ లు,సీఐ సుభాషిణి ,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళా మృతి



ప్రజా పాలన న్యూస్ ఏర్పేడు ప్రతినిధి విద్యుత్ షాక్ మహిళా మృతి వివరాల్లోకి వెళితే మేళ్లపాక దళితవాడలో నివసించే చింత గింజల భారతమ్మ 46 సోమవారం ఉదయం 7 గంటలకు మృతి చెందింది వీం నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ ముగ్గురు పిల్లలు ఉన్నారు కూలీ జీవనం కొనసాగిస్తూ కుటుంబ భారాన్ని మోస్తూ ఉండేది ఏమే మిద్దె పైనుంచి ఇనుప కమ్మిలు దించుతున్న సమయంలో విద్యుత్ తీగలు తగిలి షాక్కు గురైంది ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు వెంటనే గ్రామానికి వచ్చి అధికారులు డి ఈ దేవ రెడ్డి ఏఈ వాసు దేవయ్య లైన్ మాన్ నవీన్ లైన్ ఇన్స్పెక్టర్ వీరాస్వామి . ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర్ ఎంపీటీసీ భారత్ విద్యుత్ అధికారులను గ్రామంలో ఉండే విద్యుత్ తీగలను మార్చవలసిందిగా విన్నవించారు కావున అధికారులు స్పందించి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా అధికారులు కోరుచున్నారు.

## బీసీలు అంటే వెనుకబడిన వర్గాలు కాదని... సమాజానికి వెన్నుముక బీసీ వర్గం: డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 5 (ప్రజా పాలన ప్రతినిధి): అంబేడ్కర్, జ్యోతి రావ్ పులే అసయాలకు అనుగుణంగా పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇది. మూడున్నర ఏళ్లుగా అట్టడుగు వర్గాల వారికి మేలు చేస్తూ.. సామాజిక విప్లవ తీసుకువచ్చిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ నందు గల 60 అడుగుల రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాతో. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదని.. సమాజానికి వెన్నెముక వర్గాలని.. నమ్మి వారికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మరింత బలోపేతం చేసే దిశగా గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కృషి చేశారని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు . కులాల వారీగా 54 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం, నామినేటెడ్ పోస్టులు మరియు అనేక ఉన్నత పదవులు కేటాయించడంతో పాటు స్పీకర్‌తో సహా మంత్రివర్గంలో 11మందికి చోటు కల్పించి బీసీలను ఆయన బలమైన శక్తులుగా తీర్చిదిద్దారన్నారు. 86 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా బిసి లకు ఇచ్చారని, సచివాలయం ఉద్యోగాల్లో 70 శాతం మంది బిసి, ఎస్సీ, ఎస్టీలకు మైనార్టీలకు ఇచ్చిన ఘనత సీఎం ది అన్నారు . బీసీలకు సీఎం వైయస్ జగన్ ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చిన సందర్భంలో మరోసారి వాటి గురించి మరింత వివరంగా చర్చించుకునేందుకు డిసెంబర్ 7వ తేదీ ఉదయం 9 గంటలకు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ మహాసభ - వెనుకబడిన కులాలే వెన్నెముక పేరిట జరిగే కార్యక్రమానికి నరసరావుపేట నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్ళి మన వంతు పూర్తి మద్దతును ఇవ్వడం జరుగుతుంది అన్నారు. 15 సెంట్ల స్థలంలో బిసి భవన్ కూడా నిర్మాణం జరగబోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## జగన్ సర్కారును దించుదాం: నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 5. ( ప్రజా పాలన ప్రతినిధి): 'రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రశాంతంగా లేరని.వైసీపీ ప్రభుత్వ విధానాలు, జగన్ నియంతృత్వ ధోరణితో అందరూ ఇబ్బంది పడుతున్నారు. ఇదేం ఖర్మని వాపోతున్నారు' అని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు చెప్పారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి" పేరుతో ప్రజలను చైతన్యపరిచేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా డా.చదలవాడ పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలో 09,10 వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ జగన్ ని దించి తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటేనే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు.అందుకు అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త కనీసం 10 మందిని చైతన్యపరిచేందుకు చేపట్టిన కార్యాచరణను అమలు పరిచే విధంగా ముందుకు సాగాలన్నారు.వైసీపీ ప్రభుత్వ తీరుతో తమకు ఎదురైన ఇబ్బందులను,కష్టాల డా.చదలవాడ దృష్టికి తెచ్చారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో తమకు అందే సంక్షేమ పథకాలు ఆపేసారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలన కోసం ఎదురు చూస్తున్నామని,ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వెన్నంటి నడుస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలం వీరాటంలో

రొంపిచర్ల మండలం వీరాటం గ్రామంలో నిర్వహించిన ఇదేం ఖర్మ కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ స్థానికంగా ఆ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారు



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 5.బాపట్ల నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ తెనాలి శ్రావణకుమార్, ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు గార్లతో కలిసి పాల్గొని ఈ నెల 9వ తేదీన ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనడానికి నియోజకవర్గానికి విచ్చేయుచున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన వివరాలను వెల్లడించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నరేంద్ర వర్మ కామెంట్స్. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ తరపున ప్రజలకు భరోసా ఇవ్వడానికి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టడం జరిగింది.మా అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ప్రజలు పడుతున్న ఇబ్బందులు,తెలుసుకొంటున్నారు.ఈ నెల 9వ తేదీన మధ్యాహ్నం చుండూరుపల్లి వద్ద నిర్వహించే భారీ బైక్ ర్యాలీతో మన బాపట్ల నియోజకవర్గంలో చేరుకుని ఇదేమి ఖర్మ మన రాష్ట్రనికి కార్యక్రమంలో పాల్గొని తదనంతరం అంబేద్కర్ కూడలి వద్ద జరిగే భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు.10వ తేదీన మధ్యాహ్నం వరకు నియోజకవర్గంలో ఉండి బాపట్ల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురుంచి సమీక్ష చేస్తారని నరేంద్ర వర్మ తెలిపారు కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు యవన్మంది ప్రజలు భారీగా తరలివచ్చి చంద్రబాబు నాయుడు గారి పర్యటనను విజయవంతం చేయాలని నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం కృషి చేస్తుంది: పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .డిసెంబర్ 5 (ప్రజా పాలన ప్రతినిధి.): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా కలెక్టరేట్ డాక్టర్.బి. ఆర్. అంబేద్కర్ స్పందన హాల్ లో సోమవారం 'స్పందన ' ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం లు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. సమారు 90 మందికి పైగా అర్జీలను అందించి పరిష్కారం చేయాలని ప్రజలు విన్నవించారు. వచ్చిన ఫిర్యాదులను సంభందిత అధికారులకు అందించి వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ప్రతీ ఒక్క అధికారి సమన్వయం తో ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ,మరియు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ పల్నాడు జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్ర షాపింగ్ మాల్ 12వ వార్షికోత్సవం సందర్భంగా జీవీఎస్ రాము చంద్ర షాపింగ్ మాల్ మేనేజింగ్ పార్టనర్ సహకారంతో కలెక్టరేట్ స్పందన కార్యక్రమానికి పల్నాడు జిల్లా నలు మూలలు నుండి వచ్చిన సుమారు 300 మందికి ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో జీవీఎస్ రాము, కృష్ణకుమారి, అమరేష్, చంద్ర షాపింగ్ మాల్ కు చెందిన బత్తుల మురళీ, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, మంగవల్లి ప్రసాద్ రావు, కొణిజేటి రమేష్ ,బెల్లంపల్లి కేశవరావు, రావికింది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది: జిల్లా సంయుక్త కలెక్టరు డా. కె.శ్రీనివాసులు



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 5. దేశభద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టి నిరంతరం కాపలా కాస్తున్న సైనికులు, మాజీ సైనికులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా సంయుక్త కలెక్టరు డా. కె.శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 7వ తేదీన నిర్వహించే సాయుధ దళాల పతాక దినోత్సవం (ఫ్లాగ్ డే) సందర్భంగా సైనిక సంక్షేమ శాఖ రూపొందించిన బ్రోచర్, స్టిక్కర్లను జిల్లా సంయుక్త కలెక్టరు విడుదల చేశారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం మార్చి వరకు విరాళాల సేకరణ జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈక్రమంలో నూతనంగా ఏర్పడిన జిల్లా అధికారుల సంఘం వెంటనే స్పందించి రూ. 10,000/- లు సైనిక సంక్షేమ నిధికి విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. జిల్లా అధికారుల సంఘం నాయకుడు డి.ఆర్.డి.ఏ పి.డి బి. అర్జునరావు, ఆర్.డి.ఓ జి.రవీందర్, సి.పి.ఓ జి.భరత్, జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి ఆర్.గుణశీల, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జయహో బీసీ మహాసభలకు తరలిరండి: ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి



విజయవాడ నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 7వ తేదీ బుధవారం నిర్వహించే జయహో బీసీ సభలకు బీసీలు తరలి రావాలని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు దేరంగుల ఉదయకిరణ్ ఆదేశాల మేరకు విజయవాడలో ఈ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైసీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభకు ఏపీ బీసీ సంఘం మద్దతు తెలుపుతోందన్నారు. బీసీలు అంటే వెనుకబడిన కులాలు కాదని... సమాజానికి వెన్నెముక అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బీసీలు ఎదగడానికి ముఖ్యమంత్రి జగన్ ఎంతో ప్రోత్సహిస్తున్నారని బాలాజీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పాదయాత్ర సందర్భంగా బీసీ డిక్లరేషన్ సభలో చెప్పిన విధంగా ప్రతి వాగ్దానం నెరవేరుస్తున్నారని కొనియాడారు. బీసీ కులాలకు అత్యధిక కార్పోరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా... స్పీకరుతో సహా మంత్రి వర్గంలో 11మంది బీసీలకు స్థానం కల్పించిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు. ఇలాంటి నేతకు బీసీలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని బాలాజీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడలో జరిగే సభకు రాష్ట్రంలోని బీసీలు ఇంటికి ఒకరు వంతున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలవాలని కోరారు.

## లిస్పందన ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 5.:బాపట్ల జిల్లా ఎస్పీనిర్వహించిన స్పందన కార్యక్రమానికి 56 ఫిర్యాదులు,బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్., ఈ రోజు బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, వారి పిటీషన్లకు చట్టపరిధిలో పరిష్కారం చూపేలా సంబంధిత పోలీసు అధాకారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిదిలో త్వరితగతిన విచారించి నిర్దిష్ట గడువులోపు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, నిర్దిష్ట గడువులోగా సమస్య పరిష్కారం కానీ యెడల సంబంధిత పోలీస్ అదికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి 56 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించుకున్నారని, వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ స్పందన కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీ గారితో పాటు స్పందన సెల్ ఇన్ఛార్జ్ ఇన్స్పెక్టర్ ఎమ్. మురళీకృష్ణ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



## సత్తెనపల్లి గురుకుల పాఠశాల వార్డులపై చర్యలు తీసుకోవాలి

**ఎంఆర్పిఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ**



పల్నాడు జిల్లా. నరసరావు పేట. డిసెంబర్ 5 (ప్రజా పాలన ప్రతినిధి.): సత్తెనపల్లి గురుకుల పాఠశాల వార్డునపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీ రయ్య మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో పిటిషన్ అందజేశారు. సత్తనపల్లి గురుకుల పాఠశాలలో వార్డెన్ కే మాధురి ఎస్సీ కులానికి సంబంధించిన వాళ్ల మీద కొడవటి దేవమ్మ భర్త బెన్నీ గత 40 రోజులుగా కుక్ హెల్పేర్ తీసేసామని వేధింపులకు గురిచేస్తూ అసభ్యకరంగా మాట్లాడుతూ కులం పేరుతో దూషిస్తూ వార్డెన్ కే మాధురి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎం ఆర్ పి ఎస్ ఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ ఎస్పీ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ సత్తనపల్లి రామకృష్ణాపురంలో గురుకుల పాఠశాలలో పనిచేస్తున్నాం కొడవటి దేవమ్మ , కొడవటి బెన్నిని కులం పేరుతో ఎస్సీలను చులకన భావంతో మాట్లాడుతూ వేధింపులకు గురి చేస్తూ మీ ఉద్యోగం నేను తీసేసాను మీకు దిక్కున చోట చెప్పుకోమని గత 40 రోజుల క్రితం నుంచి వీరి మీద ఇబ్బందులకు గురిచేస్తు స్కూల్లో పని చేయడానికి వీలులేదని మాధురి (వార్డెన్ ) ఉంటున్నారని. వార్డెన్ మాధురిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎం ఆర్ పి ఎస్ ఎస్ చింతిరాల మీ రయ్య మాదిగ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లమూడి ఇస్రాయిల్, గర్నెపూడి ప్రశాంతి, కొడవటి బెన్ని, గొల్లమూడి రాజు,ఎమ్మార్పీఎస్ఎస్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో ఇల్లు నిర్మాణాలు జరగాలి :సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా



కారంపూడి... డిసెంబర్05...ప్రజాపాలన... ప్రతినిధి...పట్టణంలోని భారత కమ్యూనిస్ట్ పార్టీ మరియు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర పిలుపు మేరకు సోమవారం కారంపూడి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయింది. ఇంతవరకు జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణం జరగలేదు. లబ్దిదారులకు కేటాయించిన స్థలంలో చెట్లు మొలసి ఎవరి ఎవరిస్థలమో అర్థం కాని పరిస్థితి వుంది. కాబట్టి అధికారులు కలుగచేసుకుని ఇంటి నిర్మాణంలను చేపట్టవలెనని సిపిఐ పార్టీ షేక్ సైదా అన్నారు అంతేకాకుండా ప్రతీ లబ్దిదారులకు 1,80,000 రూపాయల బదులుగా 5,00,000 కేటాయించి ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి తొడ్పడవలసిందిగా కోరడమైనది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య, కారంపూడి పట్టణ కార్యదర్శి సూరే హనుమంతరావు, ఒపిచర్ల సిపిఐ కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు నూనె వెంకటేశ్వర్లు, మొదలగు పాల్గొన్నారు.

## 5 అంగన్ వాడి కేంద్ర భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్



కంచికచర్ల డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిది పట్టణం లో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి కేంద్ర భవ న నిర్మాణాలకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం అధికారులు-ప్రజా ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయ స్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కంచికచర్ల మండల పరిధిలో 13 అంగన్వాడీ కేంద్రాల నూతన భవన ని ర్మాణాలకు నిధులు మంజూరు చేసిందని , అందులో భాగంగానే పట్టణానికి 5 అంగన్వాడి భవన నిర్మాణా లకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు ,ఒక్కొ క్క అంగన్వాడికి రూ. 16 లక్షలు వ్యయంతో నిర్మాణా లు చేపడుతున్నట్లు , పట్టణ పరిధిలో పలు కాలనీలో అంగన్వాడీల నిర్మాణాలకు స్థల పరిశీలన చేసినట్లు చెప్పారు ,అనంతరం గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను శాసనసభ్యులు పరిశీలించారు , అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని , కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమా ణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్ , జెడ్పి టిసి వేల్పుల ప్రశాంతి , గ్రామ సర్పంచ్ -ఉపసర్పం చులు వేల్పుల సునీత -వేమ సురేష్ బాబు , ఎంపీటీ సీ నన్నపనేని నరసింహారావు, నాయకులు వేల్పుల శ్రీనివాసరావు , వేల్పుల రమేష్, మార్త శ్రీనివాసరావు ,ఈవో రవికుమార్ మరియు వార్డు సభ్యులు , ఐసిడి ఎస్ అధికారులు పాల్గొన్నారు.

# కోట యాకోబు రాణిలపై దాడి చేసిన అశోక్ చౌదరిని వెంటనే అరెస్ట్ చేయాలి

**ఏపీ ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు సుబ్బు మాదిగ**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి.)కోట యాకోబు, రాణీలపై దాడి చేసిన అశోక్ చౌదరిని వెంటనే అరెస్ట్ చేయాలని బాధిత కుటుంబాలకి న్యాయం చేయాలని ఏపీ ఎంఆర్పిఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కోటా సుబ్బు మాదిగ కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో బాధితులతో కలిపి ఎస్పీ కి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా కోట సుబ్బు మాదిగ మాట్లాడుతూ నాదెండ్ల మండలం సాతులూరు గ్రామం మాదిగపల్లె కు చెందిన కోట యాకోబు ఆయన భార్య రాణీ 28/11/2022 న తన పొలం దగ్గర కాలువలో అడ్డం పడ్డ మట్టి ని తీస్తూ ఉన్నపుడు వాళ్ళ ప్రక్క పొలానికి చెందిన అశోక్ చౌదరి వచ్చి కాలవ లో మట్టి తియ్యడానికి విలులేదు అని తగాదకు దిగాడు మా పొలానికి నీళ్లు రావాలి కదా అని మా పొలం ముందు మేము మట్టి తీసుకుంటే నీకు వచ్చిన నష్టం ఏంటి అని రాణీ అడుగగా కులం పేరుతో దూషించి కాలుతో తన్ని వాళ్ళ భర్త ని కొడవలి దాడి చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆదేశాలు మేరకు ఈరోజు పల్నాడు జిల్లా యస్పి ని కలవడం జరిగింది బాధితులకు న్యాయం చేయాలనీ ఎవరైతే దాడి చేసారో అశోక్ చౌదరి ని అరెస్ట్ చేయాలనీ ఏపీ ఎమ్మార్పీఎస్ తరుపున పల్నాడు జిల్లా అధ్యక్షులు కోట సుబ్బు మాదిగ విజ్ఞప్తి చేయడం జరిగింది. సదరు సబ్ డివిజన్ అధికారి బాధితులకు న్యాయం చేస్తాను అని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి జమ్మలముడి విజయ్ , నరసరావుపేట మండల అధ్యక్షులు ప్రత్తిపాటి మరియాదాసు కోట రాజేష, తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



అమలాపురం డిసెంబర్05 ప్రజాపాలన ప్రతినిధి.:ఆహార భద్రత చట్టం -2013 ప్రకారం నిరుపేదలందరకు ఆహార పంపిణీకి పటిష్టమైనచర్యలు సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ఆహార కమిషన్ అధ్యక్షులు సిహెచ్. విజయ ప్రతాప రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పి గన్నవరం, కొత్తపేట అంబాజీపేట, అమలాపురం మండలాల్లో విస్తృ తంగా పర్యటించి అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అంది స్తున్న పౌష్టికాహారం, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ద్వారా రూ 5000 లబ్దిని గర్భిణీలకు చేకూర్చుతున్నతీరు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమలు తీరు, ప్రజా పంపిణీ వ్యవస్థ మండల స్థాయి నిత్యావసర సరుకుల నిల్వలను గిడ్డంగుల లో భద్రపరుస్తున్న తీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భం దాల్చిన స్త్రీలు తమ బిడ్డ ఆరోగ్య వంతంగా ఎదిగేందుకు అవసరమైన బియ్యాన్ని అంగన్వాడీలకు సరఫరా చేయడం జరుగుతుందని అలాగే మెనూ ప్రకారం వైయస్సార్ సంపూర్ణఆరోగ్య పోషణ తదితర పథకాల ద్వారా పౌష్టికాహారం అందించి పౌష్టికాహార లోపాలను రక్తహీన తలు పూర్తిగా అరికడుతూ ఆరోగ్యకర సమాజస్థాపన దిశగా ముందడుగు వేయాలని అంగన్వా డి సిబ్బందిని ఆదేశించారు. కొత్తపేట మండలంలో మొబైల్ డిస్పెన్సరీ యూనిట్లు వాహనాలలో నిత్యవ సరాలు పంపిణీ బయోమెట్రిక్ విధానాన్ని పరిశీలించామన్నారు. అదేవిధంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా కాపాడుతున్న నిత్యావసరాల తూనికలు కొలతలను, నాణ్యతలను వసూలు చేస్తున్న రేట్లను కమిషన్ చైర్మన్ నిశితంగా పరిశీలించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్ జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ పాపారావు జిల్లా మేనేజర్ పౌరుసర్వరాలు తులసి. ఎంఈఓ సూర్య ప్రకాష్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు వివిధ పాఠశాలలు చెందిన ప్రధానోపాధ్యాయులు మండల ఎడ్యుకేషనల్ అధికారులు పౌరసరఫరాలు రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం స్పందనలో 160 అర్జీలు



అమలాపురం డిసెంబర్ 05 ప్రజాపాలన ప్రతినిధిప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ఆయా అర్జీదా రుల సమస్యల పరిష్కారానికై ఫోటోలను అన్ లైన్లో అప్లోడ్ చేస్తూ పూర్తిస్థాయిలో అర్జీలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రెవిన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా విజ్ఞాపనల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి ప్రజల నుంచి విజ్ఞాపనలను స్వీకరించి ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులో పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. ? ఈ కార్యక్రమంలో 160అర్జీలు స్వీకరించారు. వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు,ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పేదలందరికీ ఇళ్లు కింద ఇళ్ల మంజూరు, రెవెన్యూ సేవలు, సర్వే, పెన్షన్ తదితరాలపై అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ఆక్వా సమస్యలు, భూ సమస్యలు, ఆరోగ్య సమస్యలు సామాజిక భద్రత పింఛన్లు మంజూరు, ????ఆక్రమణలు తదితరాల అర్జీల పరిష్కారానికి సంబంధించి ఫొటో లను తప్పనిసరిగా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారానికి సంబంధించి అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటన ఫొటోలను పరిష్కార నివేదికకు జతచేయాలని డి ఆర్ ఓ సూచించారు. ఒకే అంశంపై దరఖాస్తులు మరలా, మరలా సమర్పించకుండా స్పష్టమైన సమాచారంతో అర్జీలను గడువు లోపుగా పూర్తి నాణ్యతతో పరిష్క రించాలని జిల్లా స్థాయి అధికా రులను డి ఆర్ ఓ ఆదేశించారు. గడువు దాటిన లేకుండా అప్రమ త్తంగా వ్యవహరించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: మం డల పరిధిలోని అనుమంచిపల్లి గ్రామంలో రైతు భరో సా కేంద్రంనందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ సభ్యులు సామినే ని ఉదయభాను పాల్గొన్నారుఈ సందర్భంగా ఉదయ భాను మాట్లాడుతూ నేడు మన ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు, రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్మ వద్దని ప్ర భుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ కనీ నం మద్దతు ధర పొందాలన్నారు,రైతుల కచ్చితంగా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఒక రైతు కూడా తను పండించిన ధాన్యం అమ్ముకునేందుకు పక్క గ్రామానికి వెళ్లే అవసరం లే కుండా స్వగ్రామంలోనే అమ్ముకునేలా రైతు భరోసా కేంద్రంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చే యడం ద్వారా రైతులకు ఎంతగానో మేలు జరుగు తుందని అన్నారు,అదేవిధంగా కొనుగోలు కేంద్రాల ని ర్వహణ సమయంలో కేంద్రంలో నెలకొనే సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలి పా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినే ని విజయ శేఖర్,గ్రామ సర్పంచ్ పానుగంటి లక్ష్మీ త్రివే ణి , గోపాలకృష్ణ సొసైటీ అధ్యక్షులు కోలపల్లి వెంకటే శ్వరరావు,అగ్రికల్చర్ ఏడి సౌజన్య, ఆర్ బి కే చైర్మన్ రవి మరియు తదితర గ్రామ వైఎస్ఆర్సిపి నాయ కులు పాల్గొన్నారు.

## పలు ప్రారంభోత్సవాలు, శుభకార్యాల్లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం నాడు నరసరావుపేట నియోజక వర్గంలో పలు ప్రారంభోత్సవాలు, శుభకార్యాల్లో పాల్గొన్నారు. స్టేషన్ రోడ్డు లో 99 మండి రెస్టారెంట్ నూతన ప్రారంభోత్సవం సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారి వ్యాపారం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం రొంపిచర్ల మండలంలోని మాచవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ వి ఆర్ పివిసి ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి నూతన ఇండస్ట్రీ ను ప్రారంభించారు. వారి వ్యాపారం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పాలపాడు రోడ్ లోని విద్యాహోమ్స్ లో బండి సుబ్బారావు గారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి అరండల్ పేట లోని కెనరా బ్యాంక్ బిల్డింగులో %+ా=% కళ్యాణ మండపంలో పోలిశెట్టి రామేశ్వరం గారి కుమారుని వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన



నరసాపురం, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన కుమ్మరవీధి కోదండ రామాలయం యొక్క అంతరాలయ పునర్నిర్మాణ పనులకు నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, శిరీష దంపతులు సోమవారం శంకుస్థాపన చేశారు. తన తల్లిదండ్రులైన కొవ్వలి అయ్యన్న నాయుడు, కృష్ణవేణి దంపతుల జ్ఞాపకార్థం కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆర్థిక సహకారంతో నిర్మించనున్న ఈ రామాలయ పునర్నిర్మాణ పనులకు వేద పండితులు పెద్దింటి అనిల్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో రామ్మోహన్ నాయుడు, శిరీష దంపతులచే వేద పండితుల ఆధ్వర్యంలో హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు, నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామాంజనేయ రాజు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్, నియోజకవర్గానికి చెందిన రాజకీయ, విద్య, వైద్య, వ్యాపార ప్రముఖులు, భక్తులు, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలంకి వెంకన్న, పాలంకి ప్రసాద్, కోటిపల్లి గోపాలం, కోటిపల్లి కన్నబాబు, కోటిపల్లి దొరయ్య, నంద్యాల బాబు, కొండా జయలక్ష్మి శ్రీధర్, నిమ్మకాయల నీలిమాదేవి, సంకు భాస్కర నాయుడు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కంబాల మామాజీ, ఇనుకొండ నానాజీ, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో బలుసుపాడు రోడ్డు ఎల్.పి2 లేఅవుట్ జగన న్న కాలనీ నందు 912 ప్లాట్లకు గాను పూర్తి మొత్తంలో విద్యుత్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ సభ్యు లు సామినేని ఉదయభాను పాల్గొని మాట్లాడుతూ నే డు జగనన్న కాలనీ నందు పూర్తి మొత్తంలో విద్యుదీక రణ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేయడం జరి గిందనిఈ లేఅవుట్ నందు ఉన్న ప్రతి గృహానికి వి ద్యుత్తును అందించే విధంగా 100కేవీ ట్రాన్స్ఫార్మ్ క రెంటు స్తంభాలు,వీధిలైట్లు,ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు త్వరలో ఈ పనులు పూర్తి చేయ డం జరుగుతుందని అన్నారు, అలాగే ఈ లేఅవుట్ నందు మిగిలి ఉన్న ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు త్వరితగతిన తమ ఇళ్ళను పూర్తి చేసుకోవాలని కో రారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీ కాంత్ (బాజీ),ఎలక్ట్రికల్ డి ఈ శ్రీనివాసరావు,ఏఈఈ బాలాజీ, తదితర అధికారులు నాయకులు పాల్గొన్నా రు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్ విడుదల చేసిన టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి



పల్నాడు జిల్లా. వినుకొండ .డిసెంబర్ 5 ( ప్రజా పాలన ప్రతినిధి . )వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలము అయినవోలు గ్రామంలో సోమవారం లిఇదేం ఖర్మమన రాష్ట్రానికి లి పోస్టర్ ను పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు మండల టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లో పాల్గొని స్థానికుల సమస్యలు, యువత, నిరుద్యోగుల సమస్యలను తెలుసు కోవడం జరిగింది. మండలంలోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## జయహెూ బీసీ మహాసభ ప్రాంగణాన్ని పరిశీలించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ



రామచంద్రపురం డిసెంబర్ 05 ప్రజాపాలన ప్రతినిధి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణు గోపాలకృష్ణ సభా ప్రాంగణాన్ని ఈరోజు సోమవారం సాయంత్రం పరిశీలించారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగబోవు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జయహెూ బీసీ మహాసభ కార్యక్రమం యొక్క స్థల ప్రాంగణాన్ని సోమవారం సాయంత్రం బీసీ సంక్షేమ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ, వైయస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి లు పరిశీలించారు. తదుపరి అధికారులకు సభకు హాజరవుతున్న నాయకులకు కార్యకర్తలకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడ ఉన్న సభ నిర్వహకులకు మంత్రి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కులలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చర్చి ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి:మండ లంలోని లింగాలపాడు గ్రామంలో సర్పంచ్ బొల్లినేని పద్మజ -శ్రీనివాసరావు దంపతుల సొంత నిధులురూ .2 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిఎస్ఐ చర్చి కాం పౌండ్ వాల్ నిర్మాణానికి శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు సోమవారం శంకుస్థాపన నిర్వహించారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లి నేని పద్మజ , నాయకులు శ్రీనివాసరావు ,పారుపల్లి హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## పల్నాడు జిల్లాలోని రెవెన్యూ డివిజన్లో ప్రజా సమస్యల పరిష్కారమే స్పందన: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి. డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి.) : పల్నాడు జిల్లాలోని రెవెన్యూ డివిజన్ లలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక 'స్పందన' ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని సత్తెనపల్లి పట్టణం ఆర్డీవో కార్యాలయం ఆవరణలో సోమవారం జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి ప్రత్యేక ' స్పందన' ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లాకు చెందిన ఉన్నతాధికారులంతా ఈ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చొరవ చూపారు. సుమారు 80 మందికి పైగా అర్జీదారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమస్యల పరిష్కారం ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత అధికారులకు ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఒకే సమయంలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట, సత్తనపల్లి రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ' స్పందన' కార్యక్రమం నిర్వహించడంతో పెద్ద ఎత్తున ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం ఉద్యాన శాఖ ద్వారా ప్రతి మిరప పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించే కరపత్రాలను ఆయా శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిని రాజకుమారి, ఉద్యాన శాఖ అధికారి బెన్ని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి, ఆ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డా బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

నందిగామ డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి రా జ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు మంగళ వారం పట్టణంలో గాంధీ సెంటర్ నందు నిర్వహిస్తు న్నట్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగులు దళిత చైతన్య ఐక్యవేదిక నాయకులు ఒక ప్రకటనలో తె లిపారు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చే యాలని పిలుపునిచ్చారు

## గ్రామాలలో ఇదేంఖర్మ మనకు కార్యక్రమం



నరసాపురం, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : డ్వాక్రా మహిళలు చెమటోడ్చి దాచుకున్న అభయహస్తం సొమ్మును దొడ్డిదారిన దొంగిలించిన దౌర్భాగ్యపు మఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఇదేంఖర్మ మనకని డ్వాక్రా మహిళలు అసహ్యించుకుంటున్నారని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు విమర్శించారు. నరసాపురం మండలం మరితిప్ప గ్రామంలో మండల తెదేపా అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం యొక్క ప్రజావ్యతిరేక విధానాలను, నిలకడ లేని పరిపాలన విధానాన్ని ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం దొడ్డి దారిన పెంచిన విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్ను, చెత్త పన్ను, సామాన్యుడికి అందుబాటులో లేని నిత్యావసరాల ధరలు, డ్వాక్రా మహిళల అభయహస్తం సొమ్ములు దొడ్డిదారిన దొంగిలించిన విధానాన్ని విమర్శిస్తూ ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అంటూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్ల సూర్యనారాయణ, తెదేపా సీనియర్ నాయకులు నల్లూరి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ మన్నే కోటేశ్వరరావు, ఎంపీటీసీ శీలం హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ కడలి పెద్దిరాజు, బూత్ కన్వీనర్ మన్నే బాలకృష్ణ, మన్నె రామకృష్ణ, గొర్ల వెంకటేశ్వరరావు, మన్నె తాతయ్య, నల్లూరి నాగేశ్వరరావు, కడిమి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలి



భీమవరం డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజాసేవలోనే సంతృప్తి ఉంటుందని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు ఎదురువచ్చి మరీ ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని స్వయంగా చెబుతున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం భీమవరం మండలంలోని దెయ్యాలతిప్ప గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఇంటింటికి తిరిగి గత మూడేళ్ల పాలనలో ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను 98 శాతానికి పైగా అమలు చేయడం జరిగిందని ఎన్నికలలో ప్రజలకు ఇవ్వని హామీలను సైతం అమలుచేసి ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రెండుకళ్లుగా చేసుకుని ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలని ముఖ్యమంత్రి పని చేస్తున్నారని అన్నారు. గత మూడేళ్ల పాలనలో ఈ గ్రామానికి సంబంధించి ప్రజలకు 8 కోట్ల 50 లక్షల రూపాయలకు పైగా సంక్షేమాన్ని తమ ప్రభుత్వం అందించిందని అన్నారు. డిసిఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి మాట్లాడుతూ గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసుకు నీరాజనాలు పలుకుతున్నారని ఈనెల 7వ తేదీన విజయవాడలో జరగనున్న బీసీ మహాసభను నియోజకవర్గంలో ఉన్న బీసీ వర్గాలు అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఇంచార్జ్ ఎంపీడీవో రామచంద్ర ప్రభు, డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, పలుశాఖల జేఈలు నరసయ్య, శశి కుమార్, శ్రీనివాస్, కనకారావు, సర్పంచులు తిరుమాని శ్రీనివాసరావు, బొమ్మిడి బాబు రాజేంద్రప్రసాద్, కోళ్ల బాలకృష్ణ, నాగిడి నారాయణస్వామి, రామాని శివాజీ వర్మ, జల్లా కొండయ్య, ఎంపీటీసీ రామాని నరసింహస్వామి, నాయకులు తిరుమాని ధనుంజయ, సంధి యోహాన్, జ్ఞానరాజు, కోమటి రాంబాబు, కొట్టి కుటుంబరావు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్స్ లోని విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: కూరపాటి హనుమంతరావు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): టిఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గత నెల 21 నుండి 30 వరకు సందర్శించడం జరిగింది. విద్యార్థులు వారి యొక్క ఇబ్బందులు సమస్యల్ని మా దృష్టికి తెలియజేయడం జరిగింది. ఈరోజు అనగా 05-11-2022 వ తేదీన సోమవారం నాడు పల్నాడు జిల్లా కలెక్టరేట్ వద్ద సంక్షేమ హాస్టల్లో ఉన్న విద్యార్థుల సమస్యలపై పల్నాడు జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి, అనంతరం స్పందన కార్యక్రమంలో లో జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. దీని పై జిల్లా జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూరపాటి హనుమంతరావు మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్స్ సంక్షేమ పాఠశాలలో ఉండే విద్యార్థులకు 1.మెరుగైన పౌష్టికాహారం అందించాలి. 2.సురక్షితమైన మంచినీటి సదుపాయం కల్పించాలి. 3.అన్ని సబ్జెక్టులకు టీచర్స్ ని నియమించాలి. 4 . వసతి గృహాలు మరియు మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలి. 5. ప్రభుత్వ భవనాలను నిర్మించి, విద్యార్థులకి ఎటువంటి సమస్యలు లేకుండా చూసే బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని తెలియజేసారు. వీటి పై ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జాకీర్, నియోజకవర్గ అధ్యక్షులు యేనుగంటి భార్గవ్ సాయి, గుడిపూడి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చు వీరయ్య, కార్యనిర్వహ కార్యదర్శి అల్లూరి సుధాకర్ బాబు, కార్యదర్శి పఠాన్ అబ్దుల్ రెహమాన్, మరియునియోజవర్గ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణ, అబ్దుల్ భాష, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు..

## గోకవరంలో నూతన ప్రెస్ క్లబ్ భవనం ప్రారంభం





గోకవరం ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రమైన గోకవరంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ సోమవారం ప్రారంభమైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు జెడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు వరసాల ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ఉన్న పలు సమస్యలను విలేకరులు వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు మండలంలో పేద వర్గాల వారి ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలని అన్నారు నూతనంగా ఏర్పాటు చేయబడిన ప్రెస్ క్లబ్ లో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రెస్ మీట్ లు పెట్టి తమ సందేశాలను విలేకరుల ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు రౌతు పండు కర్రీ శివరామకృష్ణ లు మాట్లాడుతూ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు నిర్మాణానికి మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు విరాళాలు ఇచ్చి తమ వంతు సహాయాన్ని అందజేశారు అధికారులు నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా సహకరించారన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బత్తుల నానాజీ, ఎంపీటీసీ తోలేటి రమ్య శ్రీ ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అక్షింతల రాజా ,లలిత ఫౌండేషన్ చైర్మన్ పి.చిన్ని, మాజీ జడ్పిటిసి పాలూరు బోసుబాబు ,మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి ,కామరాజుపేట సర్పంచ్ ఆడపా వెంకటరావు, వైస్ చర్పంచ్ కిషోర్ కుమార్ టిడిపి నాయకులు సత్యనారాయణ ,బండి గంగాధర్ ,గుండా శివ ప్రసాద్, అడపా సత్తిబాబు వైఎస్ఆర్సిపి నాయకులు నరాల శెట్టి నరసయ్య, జాజుల ప్రసాద్ జనసేన పార్టీ కన్వీనర్ ఉంగరాల మణిరత్నం దోసపాటి సుబ్బారావు మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## బీసీలను అణగదొక్కుతున్న జగన్మోహన్ రెడ్డిప్రభుత్వం




వీరులపాడు డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో బీసీలకు అన్యా యం జరుగుతుందని బీసీ నాయకులు ఆరోపించారు ఈ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని ఊ దర గొట్టడం తప్ప అసలు బీసీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని బీసీ నాయకులు స్థానిక తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలు



దాచేపల్లి ప్రజా పాలన న్యూస్.... దాచేపల్లి నగరపంచాయతీ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య కాంగ్రెస్ పార్టీ తరఫున 1968 వ సంవత్సరంలో తొలిసారిగా శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారని అదేవిధంగా 1974 వ సంవత్సరం 1980 వ సంవత్సరంలో కూడా శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారని, తెలియజేశారు. తొలిసారిగా మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో రోడ్డు రవాణా శాఖ మంత్రిగా కూడా పనిచేశారని, తర్వాత అనేక ముఖ్యమంత్రుల మంత్రివర్గంలో పలు కీలకమైన శాఖలో నిర్వహించారు అన్నారు. 2004 -09 కాలంలో 12వ శాసనసభకు చీరాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికైనను 2009 ఎన్నికల ముందు ప్రత్యక్ష ఎన్నికలలో పోటీ చేయకుండా శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మంత్రిమండలిలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఉన్న రోశయ్య 2009 సెప్టెంబర్ 3 నుంచి 2010 నవంబర్ 24 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారని వారు తెలియజేశారు. ముఖ్యమంత్రిగానే కాకుండా 2011 ఆగస్టు 31 న రోశయ్య తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణస్వీకారం చేసి 2016 ఆగస్టు 30 వరకు తమిళనాడు గవర్నర్ గా తన సేవలను అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ కు కౌలు రైతుల పేరిట జరిగిన అన్యాయం పై ఫిర్యాదు చేసిన రైతులు



కారెంపూడి..డిసెంబర్05..ప్రజాపాలన. ప్రతినిధి...మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో గత రెండు రోజులుగా సంచలనం కలిగిస్తున్న బోగస్ కౌలు రైతుల పేరిట కార్డులు సృష్టించి ప్రభుత్వం కౌలు రైతులకు కూడా ఇస్తున్న రైతు భరోసా నగదును అసలు కౌలు రైతులకు చెందకుండా మా పొలాలను మా అనుమతి లేకుండా మేము కౌలు కు ఇచ్చినట్లుగా పత్రాలను సృష్టించి మోసం చేసారని సోమవారం స్పందనలో ఒప్పిచర్ల రైతులు పిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో బోగస్ గా రైతు భరోసా నగదును పొందిన వారి వివరాలు జాయింట్ కలెక్టర్ కు తెలిపారు. ఆయన ఈ సమస్యను సావధానంగా విని సాధ్యమైనంత త్వరగా వీరి మీద విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ముందు ఈ సమస్య విని అసలు రైతుల అనుమతి లేకుండా వారి సంతకాలు లేకుండా కౌలు రైతు పేరిట కార్డులు ఎలా సృష్టించారు అని ఆశ్చర్య పోయారు..! ఆధార్, పట్టాదారు పాస్ బుక్ పత్రాలు ఎలా సంపాదించారు అన్న విషయం కూడా అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని పల్నాడు జాయింట్ కలెక్టర్ స్పందన కార్యక్రమంలో రైతులకు తెలిపారు.

## దివ్యాంగులకు ప్రోత్సాక చర్యలు చేపడుతున్న సీఎం




గోకవరం ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దివ్యా%శీ%గుల కోసం ఎన్ని కార్యక్రమాలు చేపడుతుందని, వారికి అవసరమైన పరికరాలు ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తుందని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అన్నారు. సోమవారం గోకవరం ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో ప్రపంచ దివ్యంగుల దినోత్సవ కార్యక్రమాన్ని భవిత సెంటర్ ఉపాధ్యాయులు రాణి, మణి నిర్వహించారు.. పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సమావేశంలో స్థానిక నాయకులు ప్రసంగించారు. వైఎస్సార్ సీనియర్ నాయకులు వరసాల ప్రసాద్ ప్రసంగించారు. అనంతరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిల్లల కోసం ఎన్నో కార్యక్రమంలో చేపడుతున్నారని అన్నారు. అలాగే వీరి కోసం ఏడు ట్రై సైకిళ్ళు రావటం జరిగిందని అన్నారు. తరువాత పిల్లలకు సైకిళ్ళు పంపిణీ చేశారు.. ఇదే సందర్భంలో జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సతీమణి వేణమ్మ పుట్టినరోజు సందర్భంగా అక్కడ చిన్నారులతో కేక్ కట్ చేయించారు.. దివ్యంగు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అందరికీ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేశారు..



# హిట్ 2 తో మరోసారి ప్రూవ్ అయిందా?



టాలీవుడ్ లో వున్న యంగ్ హీరోల్లో మాంచి జోష్ తో దూసుకుపోతున్న హీరో అడివి శేష్. గత కొంత కాలంగా రైటర్ హీరోగా తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాల్ని దక్కించుకుంటున్నాడు. ఇండస్ట్రీలో ప్రత్యేక జోనర్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తూ చాలా మంది దర్శకులకు నిర్మాతలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాడు. యాక్షన్ థ్రిల్లర్స్ మర్డర్ మిస్టర్ ఇన్వేస్టిగేటివ్ థ్రిల్లర్ సినిమాలకు అడివి శేష్ ప్రధాన ఆప్షన్ గా నిలుస్తూ వరుస విజయాల్ని దక్కించుకుంటున్న విషయం తెలిసిందే.'క్షణం' నుంచి విభిన్నమైన కథలని ఎంచుకుంటూ వరుస విజయాల్ని దక్కించుకుంటూ ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అడివి శేష్ నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'హిట్ : ద సెకండ్ కేస్'. హీరో నేచురల్ స్టార్ నాని నిర్మించిన ఈ మూవీ రీసెంట్ గా విడుదలై ఫస్ట్ డే ఫస్ట్ షోకే హిట్ టాక్ ని సొంతం చేసుకుంది. తొలి రోజు వరల్డ్ వైడ్ గా రూ. 11 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురిచేసి హీరోగా అడివి శేష్ స్టామినా ఏంటో ..అతని మార్కెట్ ఏంటో స్పష్టం చేసింది.తాజా వసూళ్లని బట్టి 'హిట్ 2' హీరోగా అడివి శేష్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలవడం ఖాయంగా కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. త్వరలో ఈ మూవీని ఆన్ డిమాండ్ మేరకు ఇతర భాషల్లోనూ రిలీజ్ చేయబోతున్నారు.మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన 'హిట్' కు ఫ్రాంచైజీగా తెరకెక్కిన ఈ మూవీ ఇప్పటి వరకు మంచి టాక్ తో రన్నవుతూ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. ఇప్పటి వరకు 75 శాతం వరకు రాబట్టిందని ప్రచారం జరుగుతున్న ఈ మూవీ బ్రేక్ ఈవెన్ ని సాధిస్తుందా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.కానీ గ్రౌండ్ టాక్ మాత్రం భిన్నంగా వినిపిస్తోంది. మండే టెస్ట్ ని అధిగమిస్తే తప్ప 'హిట్ 2' బ్రేక్ ఈవెన్ సాధిస్తుందా? లేదా ? అన్నది చెప్పలేం. ఇక ఇప్పటి వరకు వరుసగా ఆరు హిట్ లని సొంతం చేసుకుని డబుల్ హ్యాట్రిక్ హిట్ వంటి అరుదైన ఫీట్ ని సొంతం చేసుకున్న అడివి శేష్ 'హిట్ 2'తో మరోసారి తన సత్తా ఏంటో నిరూపించాడు. అయితే తను కేవలం మల్టీప్లెక్స్ ఆడియన్స్ ని మాత్రమే ఎట్రాక్ట్ చేయగలడని ఆ వర్గం ప్రేక్షకుల వరకే తను పరిమితం అవుతున్నాడని స్పష్టమవుతోంది.

## భారీ యాక్షన్ కోసం యూరప్ వెళ్లబోతున్న యంగ్ హీరో



కార్తికేయ 2 సినిమా తో సంచలన విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న యంగ్ హీరో నిఖిల్ త్వరలో 18 పేజెస్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. కార్తికేయ 2 సినిమా ఇచ్చిన సక్సెస్ జోష్ లో ఉన్న నిఖిల్ తన కొత్త సినిమా స్పై కోసం కాస్త ఎక్కువగానే జాగ్రత్తలు తీసుకుంటూ ఉన్నాడని.. ఎక్కువ కష్టపడేందుకు సిద్ధం అయ్యాడని తెలుస్తోంది.ఇప్పటికే విడుదల అయిన స్పై సినిమా యొక్క గ్లిమ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తెలుగు లోనే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈ సినిమాను విడుదల చేసే విధంగా యూనివర్శిల్ సబ్జెక్ట్ తో ఈ సినిమా రూపొందిస్తున్నట్లు సమాచారం అందుతోంది.తాజాగా చిత్ర యూనిట్ సభ్యుల నుండి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా లోని భారీ యాక్షన్ సన్నివేశాల కోసం యూరప్ కు నిఖిల్ ఇంకా ఇతర చిత్ర యూనిట్ సభ్యులు వెళ్లబోతున్నారు. అక్కడ అత్యంత ఖరీదైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించబోతున్నారని.. సినిమాలో ఆ సన్నివేశాలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయని చెబుతున్నారు. నిఖిల్ గత చిత్రం కార్తికేయ 2 సినిమా తో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కించుకున్నాడు.

# మలైకా అరోరాతో కన్నీళ్లు పెట్టించారుగా!




బాలీవుడ్ హాట్ బ్యూటీ మలైకా అరోరా తాజా షో 'మూవింగ్ ఇన్ విత్ మలైకా' ఎపిసోడ్లు డిస్నీంహాట్స్టార్ స్ట్రీమింగ్ కి రెడీ అవుతోంది. తాజాగా ఆ షోకి సంబంధించిన ప్రోమో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఆ ప్రోమో చూస్తుంటే మలైకా గురించి చాలా వ్యక్తిగత విషయాలే పంచుకున్న తెలుస్తోంది.అంతేనా సోషల్ మీడియాలో ఆకతాయిల కారణంగా మలైకా ఎంతగా మానసిక క్షోభుకు గురైంది అన్న విషయాన్ని సైతం కన్నీటి రూపంలో బయట పెట్టింది. కన్నీరు మున్నీరవుతోన్న మలైకాని.. ఫరాఖాన్ హత్తుకుని ఓదార్చడం ప్రోమోలో సంచలనం రేపుతోంది. ఓ సారి ప్రోమోలోకి వెళ్తే..ముందుగా మలైకా తనదైన మార్క్ హాట్ బికినీతో ఎంట్రీ అదరగొట్టింది. మలైకా ఎప్పుడొచ్చినా అక్కడ మెరుపులు తథ్యం అనిపిచింది. ఇంతలో క్లోజ్ ఫ్రెండ్స్.. కరీనా కపూర్.. ఫరా ఖాన్ మరియు ఇతరుల మలైకా గురించి తమ అభిప్రాయాల్ని చెప్పుకొచ్చారు. మలైకా కమిట్ మెంట్..డెడికేషన్ ఎలా ఉంటుంది వంటి వాటిపై స్పందించారు.ఇదే ప్రోమోలో మలైకా తన వ్యక్తిగత జీవితం గురించి వ్యాఖ్యలు చేసింది. "నేను ముందుకు వెళ్ళాను. నా మాజీ కూడా వెళ్లాడు. కాబట్టి మీరు (ప్రజలు) కూడా ముందుకు సాగాలి' కోరుకుంటున్నా అంది. మధ్యలో కొన్ని రూడ్ వర్డింగ్ సైతం వాడింది. మధ్య వేలి చూపించి ఎప్పి పట్టించుకోవడం లేదని సూచిస్తుంది. 'బాలీవుడ్ వైవ్స్' విషయంలో జరిగినట్లుగానే ఈ రకమైన రివీల్మెంట్లు ఎక్కువగా ఉంటాయంది.మొత్తానికి మలైకా షో వేదికగా చెలరేగినట్లే కనిపిస్తుంది. ఫుల్ ఎపిసోడ్లో వృత్తి..వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఫరాకాస్తో చాలా విషయాలు పంచుకుని ఉంటుందని అభిమానులు గెస్ చేస్తున్నారు. అసభ్య పదజాలానికి అవకాశం ఉంటుందని..వాటికి బీఫ్ తప్పదని అంచనా వేస్తున్నారు. ఇటీవలే మలైకా పెళ్లి కాకుండానే తల్లి అయిందని సోషల్ మీడియా కథనాలు వెడెక్కించిన సంగతి తెలిసిందే. అర్జున్ కపూర్ తో కొన్నాళ్లగా రిలేషన్ షిప్ లో ఉంటోన్న కారణంగా కథనాలకు ఛాన్స్ దొరికింది. అయితే వీటిపై వెంటనే వివరణ ఇవ్వడం జరిగింది. మలైకా గర్భవతి అని వచ్చిన కథనాలపై ఆమె కుటుంబ సభ్యులు సహా అర్జున్ కపూర్ వివరణ ఇచ్చారు.

# క్లాసిక్ అవతార్ తో రాధిక మళ్లీ మ్యాజిక్ చేస్తుందా?




సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా నటించిన 'డీజే టిల్లు' మూవీతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చిన హీరోయిన్ నేహా శెట్టి. ఈ మూవీలో రాధిక పాత్రలో తనదైన మార్కు నటనతో ఆకట్టుకుని మంచి మార్కులు కొట్టేసింది. టిల్లుని నమ్మించి మోసం చేస్తూ అతన్ని ముప్పుతిప్పలు పెట్టే రాధికగా నేహా శెట్టి మంచి పేరు తెచ్చుకుంది. తన పుట్టిన రోజు నేడు. వెర్సటైల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డైరెక్షన్ లో పూరి ఆకాష్ హీరోగా నటించిన 'మెహబూబా' మూవీతో టాలీవుడ్ లోకి ప్రవేశించింది.తొలి ప్రయత్నం ఫ్లాప్ కావడంతో తెలుగులో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం మొదలు పెట్టింది. సందీప్ కిషన్ తో చేసిన 'గల్లీ రౌడీ' కూడా తనకు హిట్టివ్వకపోవడంతో 'డీజే టిల్లు'ని నమ్ముకుంది. సిద్ధూ జొన్నలగడ్డతో లిప్ లాక్ లకు కూడా రెడీ అయిపోయి నెగెటివ్ పాత్ర అయినా సరే హిట్టు కోసం వెనకాడకుండా ఓకే చేసి 'డీజే టిల్లు'తో తొలి హిట్ ని తన ఖాతాలో వేసుకుంది. రాధిక పాత్రలో నటించి మంచి గుర్తింపుతో పాటు సూపర్ హిట్ ని దక్కించుకుంది.ప్రస్తుతం 'ఆరెక్స్100' హీరో కార్తికేయ గుమ్మకొండతో కలిసి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బెదురులంక 2012'లో నటిస్తోంది. లక్కీ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై రవీంద్ర బెనర్జీ నిర్మిస్తున్న ఈ మూవీని క్లాక్స్ తెరకెక్కిస్తున్నాడు. గమ్మత్తైన కాన్సెప్ట్ తో యుగాంతం నేపథ్యంలో సాగు ఓ టిపికల్ స్టోరీగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు.రీసెంట్ గా హీరో కార్తికేయ ఫస్ట్ లుక్ ని రివీల్ చేస్తూ కాన్సెప్ట్ నేపథ్యంలో మోషన్ పోస్టర్ ని మేకర్స్ విడుదల చేశారు. సరికొత్త నేపథ్యంలో సాగే ఈ మోషన్ పోస్టర్ ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకుని సినిమాపై అంచనాల్ని పెంచేసింది.తాజాగా సోమవారం హీరోయిన్ నేహాశెట్టి పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ తన ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. ఈ సినిమాలో సంప్రదాయ చీరకట్టులో క్లాసిక్ అవతార్ లో కనిపిస్తున్న ఆధునిక అమ్మాయిగా నేహాశెట్టి పాత్ర వుంటుందని ఫస్ట్ లుక్ ని బట్టి అర్థమవుతోంది. కార్తికేయ ఫస్ట్ లుక్ లో అల్ట్రా మోడ్రన్ యువకుడిగా కనిపిస్తే నేహాశెట్టి మాత్రం క్లాసిక్ అవతార్ లో కనిపిస్తూ షాకిస్తోంది. ఈ ఇద్దరు ఖచ్చితంగా ఈ మూవీతో మ్యాజిక్ చేయడం ఖాయం అని మేకర్స్ చెబుతున్నారు. కామెడీ హ్యూమన్ ఎమోషన్స్ నేపథ్యంలో సాగే ఈ మూవీ ప్రస్తుతం చిత్రీకరణ దశలో వుంది. స్వర బ్రహ్మ మణిశర్మ ఈ మూవీకి సంగీతం అందిస్తున్నారు. కంటెంట్ ప్రధానంగా సాగే కాన్సెప్ట్ ఓరియెంటెడ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ మూవీని దర్శకుడు క్లాక్స్ తెరకెక్కిస్తున్నాడు.

# పవన్ - ప్రభాస్ మల్టీస్టారర్ పాజిబులేనా?



టాలీవుడ్ అయినా బాలీవుడ్ అయినా ఫ్యాన్ వార్ అనేది ఎప్పుడూ ఉండేదే. కానీ ఇటీవలి కాలంలో వైరానికి అతీతంగా స్టార్లంతా ఒకరితో ఒకరు కలిసిపోయి ఒకరికొకరు సహకరించుకుంటూ పాన్ ఇండియా హిట్లు కొట్టాలని తపిస్తున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. ఇకపోతే పవర్ స్టార్ పవన్ కల్యాణ్.. రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ మధ్య భీమవరం సహా ప.గో జిల్లాలో ఫ్యాన్ వార్ గురించి తెలిసిందే. ఒకానొకప్పుడు 144 సెక్షన్ విధించాల్సొచ్చిందంటే అర్థం చేసుకోవాలి.అయితే దీనర్థం పవర్ స్టార్ అంటే రెబల్ స్టార్ కి కోపమా? పగ ప్రతికారమా? అంటే అబ్బే అలాంటివేవీ వీళ్ల మధ్య ఉండవు. అవి అభిమానుల్లో ఒక సెక్షన్ సృష్టించే రాజకీయ పన్నాగాలుగానే చూడాల్సి ఉంటుందని చాలా సందర్భాల్లో ప్రూవ్ అయ్యింది. అది ఒక ఎమోషనల్ ఘట్టంగా మాత్రమే చూడాలి.పవన్ విజయం సాధిస్తే ప్రభాస్ అభినందిస్తాడు. ప్రభాస్ విజయశిఖరాల్ని అధిరోహిస్తే పవన్ దానిని ఆస్వాధిస్తానని అంటాడు. అలాంటి స్నేహానుబంధం వారి మధ్య ఉంది. కానీ ఫ్యాన్స్ మధ్య అనూహ్య గడబిడ దేనికోసం? అన్నది ఎవరికీ అర్థం కాదని కొందరు విశ్లేషిస్తుంటరు.ఇప్పుడు సాహో ఫేం సుజీత్ కి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అవకాశం ఇచ్చారు. ప్రభాస్ నటించిన భారీ చిత్రం సాహో ఫ్లాపైనా టెక్నికల్ గ్లింప్స్ పై ప్రశంసలు కురిసాయి. ఒక్క సినిమా కిడ్ ఇంతటి భారీ సినిమాని ఎలా హ్యాండిల్ చేసాడు? అన్న సందేహాలు అందరికీ ఉన్నాయి. కానీ సుజీత్ అసామాన్యుడు! అని నిరూపిస్తూ ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తోనే సినిమాని లాంచ్ చేయించాడు. పవన్- సుజీత్ కాంబినేషన్ లో డీవీవీ దానయ్య నిర్మించే సినిమా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కనుంది. ఈ సందర్భంగా పవర్ స్టార్ కు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. సాహూ- రన్ రాజా రన్ చిత్రాల దర్శకుడు సుజీత్ తో పవర్స్టార్ అరుదైన కలయిక సర్వత్రా ఉత్కంఠను కలిగిస్తోంది.

# వారితో పోలిస్తే నాని ప్రొడ్యూసర్ గా హిట్టేనా?



టాలీవుడ్ లో చాలా వరకు హీరోలు సినిమాలు చేస్తూనే నిర్మాతలుగానూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే పూర్తి స్థాయి నిర్మాతలుగా కాకుండా నచ్చిన సినిమాలకు సహ భాగస్వాములుగా మాత్రబు వ్యవహరిస్తున్నారు. చిరంజీవి రామ్ చరణ్ కొణిదెల ప్రొడక్షన్స్ పై మహేష్ బాబు జీఎంబీ ఎంటర్ టైన్ మెంట్ పై రవితేజ ఆర్. టి టీమ్ వర్ప్ బ్యానర్ తో .. ఇలా పలువురు హీరోలు తాము నటిస్తున్న సినిమాలకు తమ బ్యానర్ లని పెట్టుకుని సహ నిర్మాతలుగా మాత్రమే వ్యవహరిస్తున్నారు. కానీ నేచురల్ స్టార్ నాని మాత్రం ఇతర హీరోలకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తూ వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ పై సోలో నిర్మాతగా సినిమాలు నిర్మించడం మొదలు పెట్టాడు. అ! అంటూ సరికొత్త సినిమాతో నిర్మాణ రంగంలోకి ప్రవేశించిన నాని అదే పంథాలో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. తొలి సినిమా ప్రయోగం అనిపించుకుందే కానీ ఆశించిన స్థాయిలో కమర్షియల్ సక్సెస్ ని అందించలేకపోయింది. ఆ తరువాత మాస్ కాదాస్ విశ్వక్ సేన్ హీరోగా శైలేష్ కొలను ని దర్శకుడిగా పరిచయం చేస్తూ నిర్మించిన హిట్ మంచి విజయాన్ని అందించింది.అయితే హీరో నానికి నిర్మాతగా తొలి కమర్షియల్ సక్సెస్ ని మాత్రం హిట్ 2 అందించిందని తెలుస్తోంది. ఫస్ట్ డే ఫస్ట్ షోతో హిట్ టాక్ ని సొంతం చేసుకున్న ఈ మూవీ వరల్డ్ వైడ్ గా తొలి రోజు రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. త్వరలో యుఎస్ మార్కెట్ లో వన్ మిలియన్ మార్కుని దాటబోతోంది. తెలుగులో హిట్ 2 సక్సెస్ టాక్ ని సొంతం చేసుకోవడంతో ఈ మూవీని ఇతర భాషల్లో డబ్బింగ్ కోసం అడుగుతున్నారట.ఇది నానికి అదనపు ప్రాఫిట్ ని అందించబోతోందని తెలుస్తోంది. ఇతర హీరోలు సహ నిర్మాతలుగా పేర్లు వేసుకుంటూ నిర్మాణంలో నామ మాత్రంగా వుంటుంటే నాని మాత్రం వారికి భిన్నంగా పూర్తి స్థాయి నిర్మాతగా వరుస సినిమాలని నిర్మిస్తుండటమే కాకుండా హిట్ 2తో కమర్షియల్ విజయాన్ని దక్కించుకోవడం విశేషం. దీంతో నాని కమర్షియల్ ప్రొడ్యూసర్ గా హిట్టయినట్టే అంటున్నారు.




April 14th, 1891- December 6th, 1956

మనం నేడు సామాజిక, రాజకీయ,ఆర్థిక కారణాల వలన చిన్న చిన్న వర్గాలుగా విడిపోయి వున్నా ఒకే జాతిగా నిలబడగలమని నేను విశ్వసిస్తున్నాను.

- డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

ADARSHA FOUNDATION
Regd No. 2501/2012


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com